11న రాజీవ్ మార్గ్ లో "పాత్రికేయులకు యోగా శిక్షణ"..!!

పాత్రికేయులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయండి:కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడపలోని రాజీవ్ పార్కు ఎదురుగా రాజీవ్ మార్గ్ లో ఈ నెల 11వ తేదీన నిర్వహించే యోగా కార్యక్రమంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. "యోగాంధ్ర- 2025" మాసోత్సవాల్లో భాగంగా.. మే 21 నుండి జూన్ 21 వరకు నెల రోజుల పాటు జరిగే యోగా శిక్షణా కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేకించి జూన్ 11వ తేదీ బుధవారం ఉదయం 6 గం?? నుండి 8 గం??ల వరకు ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా, డెస్క్ జర్నలిస్టులకు యోగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలకు సంబంధించిన జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు హాజరై అంతర్జాతీయ యోగా మాసోత్సవ వేడుకలను విజయవంతం చేయాలన్నారు. ప్రతిఒక్కరూ యోగా ఆవశ్యకతను తెలుసుకుని ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని కలెక్టర్ ఆ ప్రకటనలో అన్నారు.



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం, 8 జూన్ 2025 8 పేజీలు

రాయచోటిలో టీడీపీకి బిగ్ షాక్

పార్టీకి సుగవాసి సుబ్రమణ్యం రాజీనామా

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : టిడిపికి బిగ్ షాక్ పార్టీలో సుగవాసి అంటేనే రాయచోటిలో గుర్తింపు అలాంటి సుగవాసి వంశానికి పార్టీ అధిష్టానం పట్టించుకోకపోవడం పాలకొండ్రాయుడు అభిమానులు సలహాలు, సూచనలు అభిప్రాయాలు, మనోభావాలను గౌరవిస్తూ సుగవాసి బాలసుబ్రమణ్యం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు విలేకరుల సమావేశంలో చంద్రబాబుకు రాజీనామా లేఖను పంపుతున్నట్లు ప్రకటించారు. పార్టీ అధికారంలోకి వచ్చాక పాలకొండ్రాయుడు కుటుంబానికి జరుగుతున్న అవమానాలపై దృష్టి పెట్టని చంద్రబాబు రాయచోటి పర్యటనలో సైతం ప్రాధాన్యత ఇవ్వ లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తరచుగా అవమానాలు జరుగుతున్నా పార్టీలో కొనసాగుతూ వచ్చిన పాలకొండ్రాయుడు కుటుంబం కట్టె కాలే వరకూ పార్టీలోనే కొనసాగుతానని శపథం చేసిన పాలకొండ్రాయుడు చంద్రబాబుతో సమకాలిన రాజకీయాలు ఆరోగ్యం సహకరించకపోయిన గడచిన ఎన్నికల్లో రాంప్రసాద్ రెడ్డి గెలుపు కోసం వీల్ చైర్ లో ప్రచారం చేసిన పాలకొండ్రాయుడు సుబ్రమణ్యం కు రాజంపేట టీడీపీ ఎంపీ టికెట్ అంటూ ప్రచారం ఎంపీ టికెట్ ఇవ్వకుండా పక్క నియోజకవర్గంలో టికెట్ ఇచ్చిన చంద్రబాబు.రాయచోటి కాకుండా రాజంపేటకు టికెట్ ఇచ్చినా పోటీ చేసిన సుబ్రమణ్యం స్వంత పార్టీ నేతల వెన్నుపోటుతో ఓటమి పాలైన సుబ్రమణ్యం ఇంచార్జి వ్యవహారంలోనూ మొండి చెయ్యి ప్రాధాన్యత ఇవ్వని పార్టీలో కొనసాగడం ఎందుకని గత కొంతకాలంగా పాలకొండ్రాయుడు అభిమానులు.. రాజకీయంగా బిడ్డలను ఒక స్థాయిలో చూడాలని ఆశించిన పాలకొండ్రాయుడు.పార్టీలో బిడ్డలకు జరుగుతున్న అవమానాలను చూసి తట్టుకోలేక పోయి మానసిక వేదనతో క్షిణించిన పాలకొండ్రాయుడు ఆరోగ్యం చికిత్స పొందుతూ మృతి చెందాడని ఆయన అన్నారు. పాలకొండ్రాయుడు మృతి చెందినా పరామర్శించని చంద్రబాబు రాజకీయాలు చేసినా పరామర్శకు రాకపోవడంపై అభిమానుల్లో అసంతృప్తి ఇన్ని అవమానాలు జరుగుతున్నా పార్టీలో కొనసాగడం ఏమిటని సుగవాసి కుటుంబాన్ని ప్రశ్నించిన అభిమానులు.ప్రజలు అభిమానులతో సమాలోచన చేసి నిర్ణయం తీసుకున్న సుబ్రమణ్యం.రాయచోటిలో బలమైన వర్గం ఉన్న సుగవాసి కుటుంబాన్ని దూరం పెట్టడాన్ని జీర్ణించుకోలేక పోతున్న సుగవాసి అభిమానులు..పార్టీ అధికారంలో ఉన్నా ఇబ్బందులు పెడుతూ వస్తున్న మంత్రి మండిపల్లి ఇలాంటి పరిస్థితిలో పార్టీని వీడటమే మంచిదని నిర్ణయం.

త్యాగాల పండుగ బక్రీద్

రాజంపేటలో భక్తి శ్రద్ధల మధ్య బక్రీద్ పర్వదినం

విశాలాంధ్ర -రాజంపేట: ముస్లిం సోదరుల పవిత్ర పండుగ అయిన బక్రీద్ పర్వదినాన్ని శనివారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. త్యాగానికి, నిస్వార్ధ పూరితమైన దైవ భక్తికి ప్రతీకగా ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని ఆచరిస్తారనే సంగతి తెలిసిందే. సృష్టికర్తయిన అల్లాహ్ అంటే అపారమైన భక్తీ, గౌరవంతో ఆయన చెప్పినట్లుగా తన కన్న కుమారుడినే బలిగా అర్పించేందుకు హజరత్ ఇబ్రహీం సిద్ధపడతారు. అప్పటి నుండి ఈ పండుగను ఆచరించడం ఆనవాయితీగా వస్తోంది. ఇదిలా ఉండగా రాజంపేట పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి ఈద్గాలలో, మసీదుతో పాటు పలు కూడళ్లలో జరిగిన బక్రీద్ ప్రార్ధనలకు వేలాదిగా ముస్లింలు హాజరయ్యారు. వేకువ జామునే ముస్లిం సోదరులు నూతన వస్త్రాల ధరించి మసీదుకు వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ప్రధానంగా బక్రీద్ పండగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం పలువురు రాజకీయ పార్టీ నాయకులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి తాగునీరు:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి తాగునీరు అందేలా చేయడమే లక్ష్యంగా పనిచేయాలని మీను శుక్ల పాఠక్ ఐఆర్ఎస్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నోడల్ అధికారుల సూచనలను దృష్టిలో పెట్టుకొని ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అన్నమయ్య జిల్లాలో కేంద్ర ప్రభుత్వ సహాయంతో చేపడుతున్న జల జీవన్ మిషన్ పథకంపై కేంద్ర ప్రభుత్వం తరపున వచ్చిన ప్రతినిధులైన మీను శుక్ల పాఠక్, ఐ ఆర్ ఎస్, ఎస్పీ శెట్టి, చీఫ్ ఇంజనీర్ (హర్యానా రాష్ట్ర ప్రభుత్వం)లు గ్రామీణ నీటి సరఫరా శాఖ, అన్నమయ్య జిల్లా, చిత్తూరు జిల్లా, పిడి డ్వామా, డిఆర్ డిఏ, పంచాయతీరాజ్, తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశాన్ని ప్రారంభిస్తూ జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి ప్రసన్నకుమార్, జల జీవన్ మిషన్ ప్రాజెక్టులో భాగంగా 3709 పనులు మంజూరు అయ్యాయని ఇందులో 2225 పనులు పూర్తయ్యాయని మిగిలిన పనులు వివిధ దశలలో ఉన్నాయన్నారు. జిల్లాలోని 438 గ్రామాలలో ప్రతి గ్రామంలో నీటి నాణ్యత పరీక్ష ప్రయోగశాలలు ఉన్నాయన్నారు. మండలాలలోని 6967 నివాసాలలో నివసిస్తున్న 31 లక్షల 87 వేల 66 మందికి రెండు ఫేసులలో గండికోట, వెలిగల్లు రిజర్వాయర్ల ద్వారా కరువు ప్రాంతాలకు తాగునీటిని అందించడం కోసం 2370 కోట్ల రూపాయలతో ఏప్రిల్ 2025 లో ప్రారంభించబడిన వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు అక్టోబర్ 2027 కల్లా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ ప్రాజెక్టు మొదటి ఫేసులో పీలేరు, తంబళ్లపల్లి, రాయచోటి లోని మొత్తం 18 మండలాలలో 241 గ్రామపంచాయతీలకు నీటి సరఫరా అందించబడుతుందన్నారు. మొదటి ఫేసులో గండికోట రిజర్వాయర్ ద్వారా 1.683 టీఎంసీల నీళ్లను, వెలిగల్లు రిజర్వాయర్ ద్వారా 0.175 టీఎంసీ నీటిని కరువు ప్రాంతాలకు అందించబడతాయన్నారు. కేంద్ర ప్రభుత్వ బృందం సూచించిన విధంగా ప్రాజెక్టు పనులను గడువులోగా పూర్తి చేసి కరువు ప్రాంతాలలో మంచినీటి సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, గ్రామీణ నీటి సరఫరా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెబ్ కౌన్సిలింగ్ రద్దు చేయకపోతే ఉద్యమమే!

మాటిచ్చారు...నిలుపుకోండి-ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎస్జీటీలకు వెబ్ కౌన్సిలింగ్ విధానంలో బదిలీలు నిర్వహించాలనే నిర్ణయాన్ని వెనక్కు తీసుకునే వరకు ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని నాయకులు సంగమేశ్వర రెడ్డి, శివారెడ్డి తెలిపారు. ఎస్జీటీలకు మాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు నిర్వహించాలని, ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో ఎస్జీటీలకు మాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీల నిర్వహిస్తామని ప్రభుత్వం చెప్పి ఉంది. మరి ఈరోజు లీప్ యాప్‌లో వెబ్ కౌన్సెలింగ్ మోడల్ వీడియోను విడుదల చేశారు. మాన్యువల్ కౌన్సిలింగ్ అన్నారు? మరి ఇప్పుడు వెబ్ కౌన్సెలింగ్ అంటున్నారు ఏమిటని ? ఉపాధ్యాయుల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతున్న సందర్భంగా 100, 200 ఆప్షన్స్ అయితే పెట్టుకోగలం కంపల్సరీ ఉపాధ్యాయులు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 1500 నుండి 2000 వరకు వెబ్ ఆప్షన్ల నమోదు చేయాల్సిన దుస్థితి ఉందని ఇప్పటికే తీవ్ర మానసిక ఒత్తిడిలో ఉన్న ఉపాధ్యాయులు వెబ్ కౌన్సిలింగ్‌ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎస్జీటీలకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని లేకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని అందులో భాగంగా నేడు 8వ తేదీన కడప డీఈఓ కార్యాలయ ముట్టడి చేయనున్నామని ఈ సందర్భంగా జిల్లాలోని ఉపాధ్యాయులు రాష్ట్ర అధికారుల నిరంకుశ వైఖరికి నిరసనగా వేలాదిగా తరలి రావాలని డీఈవో కార్యాలయ ముట్టడిని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్టీయు, పీఆర్టీయు, యుటీఎఫ్, ఏపీటీఎఫ్, ఆపస్, వైఎస్ఆర్టీఎఫ్ తదితర సంఘాల నేతల పాల్గొన్నారు.

అట్టహాసంగా డిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర -అట్లూరు: ఉమ్మడి కడపజిల్లాలోని రైతుల సంక్షేమం. అభివృద్ధి.ధ్యేయంగా పని చేసి జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ను రైతుల అభివృద్ధికి కృషి చేస్తానని నూతన డీసీసీబ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి. తెలిపారు. శనివారం కడప నగరంలోని మాధవి కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటుచేసిన సమావేశంలో అధికారికంగా పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వేలాదిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు కూటమి నాయకులు హర్షధ్వనాల మధ్య ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా వారిని పలువురు అభిమానులు టిడిపి నాయకులు ఎమ్మెల్యేలు శుభాకాంక్షలు సన్మానిస్తూ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తనపై అతి పెద్ద బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం ను అప్పగించిందని ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల ద్వారా అభివృద్ధి, ప్రభుత్వ ఫలాలు రైతులకు అందేలా కృషి చేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు.ఉమ్మడి జిల్లా నియోజకవర్గ ఎమ్మెల్యేలకు ఇన్చార్జిలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్,ఎమ్మెల్యేలు మాధవి రెడ్డి, వరదరాజుల రెడ్డి, లింగారెడ్డి, అరవ శ్రీధర్, కూడా చైర్మన్ ముక్కారాపా నందరెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, నియోజవర్గం ఇంచార్జ్ లు, రితీష్ రెడ్డి, భూపేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ నియోజకవర్గం యువ నాయకురాలు లీలా కైవల్యా రెడ్డి, డి సి సి బ్యాంక్ ఇంచార్జ్ సీఈవో రాజామణి. బ్యాంకు సిబ్బంది. స్థానిక ప్రజా ప్రతినిధులు. ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు. డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి ప్రమాణస్వీకారం అనంతరం కడప మార్గమధ్యంలో తన సొంత మండలం అట్లూరు మండలం నుండి క్రాస్ రోడ్డు నుండి తెలుగుదేశం పార్టీ నేతలు భారీగా ర్యాలీగా నియోజకవర్గంలోని 7 మండలాల ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు బద్వేల్ పట్టణం వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రత్యేక వాహనంపై డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డిని ఊరేగింపుగా పూల వర్షం కురిపించారు.

మరో కాళేశ్వరంకానున్న పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: రాష్ట్రంలో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు మరో కాళేశ్వరం కానుందని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి జోస్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ అమ్మకు అన్నం పెట్టని ప్రబుద్ధుడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్లుందన్నారు. సాగు నీటి ప్రాజెక్టుల విషయంలో టిడిపి కూటమి ప్రభుత్వం వైఖరి అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి విరుచుకు పడ్డారు. శ్రీశైలం ప్లంజ్ పూల్ మరమ్మత్తులకు రు 300 కోట్లు విడుదల చేయని కారణంగా శ్రీశైలం డ్యాం ప్రమాదపు అంచుల్లో వుంది అన్నారు. రెండు సంవత్సరాలలో రు 15,000 కోట్లు ఖర్చు పెడితే పెండింగ్ లో ఉన్న వెలిగొండ,తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీ నీవా,అన్నమయ్య,ఫింఛా, గురికోన లాంటి ప్రాజెక్టులన్నీ పూర్తి అయి రాష్ట్రం సస్య శ్యామల మవుతుందన్నారు. నిధులు లేని కారణంగా వీటిలో కొన్ని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా,మరికొన్ని నత్తకు నడక నేర్పుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో రు 81900 కోట్లతో పోలవరం - బనక చర్ల ప్రాజెక్టు కోసం టెండర్లు పిలవాలని చంద్ర బాబు ప్రభుత్వం తహ తహ లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఇందులో 10 లిఫ్టులు వుంటాయి.3 టన్నెల్లు వుంటాయి.టన్నెల్ పొడవు 38.01 కిలోమీటర్లు.4000 మెగా వాట్ల విద్యుత్ అవసరం.47,900 ఎకరాల భూమి సేకరించాలి.ఇందులో 17000 ఎకరాలు అటవీ భూమి. 3 దశల్లో చేపడుతారట.మొదటి దశలో పోలవరం నుండిప్రకాశం బ్యారేజీ వరకు,రెండవ దశలో ప్రకాశం బ్యారేజీ నుండి బొల్లా పల్లి రిజర్వాయర్ వరకు,మూడవ దశలో బొల్లా పల్లి రిజర్వాయర్ నుంచి బనక చర్ల వరకు అట.ఖర్చుకు సంబంధించి 50 శాతం అనగా రు 40950 కోట్లు ప్రపంచ బ్యాంకు,తదితర అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నుంచి అప్పు. 20 శాతం అనగా రు 16380 కోట్లు కాంట్రాక్టర్ ముందు భరించి తర్వాత రైతుల నుండి రాబట్టు కోవాలట.20 శాతం కేంద్రం,10 శాతం రాష్ట్రం భరిస్తాయట అన్నారు. ఈ ప్రాజెక్టుకు ఇప్పటివరకు పర్యావరణ ,అటవీ,వన్య ప్రాణి సంరక్షణ శాఖ,కేంద్ర జల సంఘం,కృష్ణా నదీ యాజమాన్య బోర్డు,గోదావరి నది యాజమాన్య బోర్డు, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేవన్నారు. అయినప్పటికీ టెండర్లు పిలవాలని చంద్ర బాబు ప్రభుత్వం నిర్ణయించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ తొందరంతా కమిషన్ల కక్కుర్తి కోసమే.అని, పోలవరం - బనక చర్ల మరో కాళేశ్వరం అవుతుంది.ఇది విఫల ప్రయోగమతుందన్నారు. ఇప్పటికే రాష్ట్రం అప్పుల కుప్ప అయింది.ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం శాశ్వతంగా అప్పుల ఊబిలో కూరుకుపోవడం తథ్యం అన్నారు.

డిసిసి బ్యాంక్ చైర్మన్

ప్రమాణ స్వీకారానికి తరలిన జనం

విశాలాంధ్ర-అట్లూరు: బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ రైల్వే క్లాస్ 1 కాంట్రాక్టర్. మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఉమ్మడి కడప జిల్లా డీసీసీబ్యాంక్ చైర్మన్ గా పట్టాభిషేక మహోత్సవం సందర్భంగా బద్వేలు పట్టణం రమేష్ రెడ్డి, సీనియర్ రిపోర్టర్. కుడమల చిన్నపరెడ్డి, నియోజకవర్గం, అట్లూరు మండలం నుంచి అట్లూరు మండలపార్టీ అధ్యక్షులు పాపుదివ్వు. మల్లికార్జునరెడ్డి.,అట్లూరు మండలం సీనియర్ నాయకులు నందగోపాల్ రెడ్డి,అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్ నాథ్ రెడ్డి, అట్లూరు మండల ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి, రెడ్డయ్య ,తెలుగుయువత అధ్యక్షులు బోవిల్ల.జయకృష్ణారెడ్డి,తెలుగుదేశం నాయకులు ఉప్పలి.రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకుడు లక్కిరెడ్డి నారాయణరెడ్డి, వరదరాజు పల్లి చంద్రశేఖర్ రెడ్డి, పొన్నవోలు సాంబశివారెడ్డి, అల్లం. వెంకటసుబ్బయ్య,ఆధ్వర్యంలో జనం వేలాదిగా వాహనాలలో కడప కు తరలి వెళ్లారు. యువత కేరింతలతో బైక్ ర్యాలీ నిర్వహించి డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డికి జేజేలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనసున్న నేత,సేవా మూర్తి. పేదల మనిషి. మంచూరు సూర్యనారాయణ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. సూర్యనారాయణ రెడ్డి అంటే అభివృద్ధి, కి మారుపేరు సూర్యనారాయణ రెడ్డి డీసీసీబ్యాంక్ ను అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తారని ప్రభుత్వం భావించింది. ఈ కారణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లు డీసీసీ బ్యాంక్ చైర్మన్ గా మంచూరు సూర్యనారాయణ రెడ్డిని నియమించడం తో తెలుగుదేశం పార్టీలో నూతన ఉత్సాహం నెలకొంది పసుపు సైనికుల పండుగ లా మంచూరుసూర్యనారాయణ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ఇంచార్జ్ రితీష్ రెడ్డి కి ఈ కార్యక్రమానికి వచ్చిన నాయకులకు. కార్యకర్తలకు. ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలియజేశారు.

వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-గాలివీడు : గోరాన్ చెరువు గ్రామానికి చెందిన నచ్చుకూరి లక్ష్మయ్య(59) అనారోగ్యం కారణంగా విషద్రావం సేవించి మృత్యువాత పడిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై రామకృష్ణ కథనం మేరకు గోరాన్ చెరువు గ్రామం బండివాండ్ల పల్లి ఎస్టీ కాలనీకి చెందిన నచ్చుకూరి పాపన్న కుమారుడు మృతుడు లక్ష్మయ్యకు పదేవదే మూర్ఛ వ్యాధి వస్తుండటంతో మనస్తాపం చెందేవాడు. దీంతో జీవితంపై విరక్తి చెందిన మృతుడు జూన్ 1వ తేదీ పెన్షన్ డబ్బులు తీసుకుని శనివారం 6 గంటల సమయంలో పొలం దగ్గరకు వెళ్లివ స్తానని చెప్పి వెళ్ళాడు. ఎంతసేపటికీ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా పొలం వద్ద స్పృహ తప్పిపోయి పడి ఉండటంతో పాటు నోటి నుండి బురుగు రావడం, పక్కనే ఖాళీగా ఉన్న వాస్మైల్ బాటిల్ ను గుర్తించారు. వెంటనే 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తరలించారు. ఈక్రమంలోనే చికిత్స పొందుతూ లక్ష్మయ్య శనివారం మృతి చెందాడు. మృతుడు కుమారుడు నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా మృతుడికి భార్య,ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు.

భవన కార్మికుడు ఆత్మహత్య

విశాలాంధ్ర- మదనపల్లె : భవన కార్మికుడు కుటుంబ సమస్యలతో ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన శనివారం వెలుగు చూసింది. మృతుడి కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కురబలకోట మండలం, స్థానిక అమ్మ చెరువు మిట్టలోని బండమీద కాలనీకి చెందిన రామకృష్ణ, శకుంతల దంపతుల కుమారుడు గంగాధర్(23) తన చిన్నమ్మ కన్యాకుమారి వద్ద ఉంటూ భవన నిర్మాణ పనులు చేసుకుంటున్నాడు. గత కొంతకాలంగా తనకు వివాహం చేయాలని కుటుంబ సభ్యులను కోరుతున్నాడు. అయితే అతనికి అనారోగ్యం ఉన్న కారణంగా కుటుంబ సభ్యులు ఆ కార్యాన్ని వాయిదా వేస్తూ వచ్చారు. అయితే తీవ్ర మనస్తాపానికి గురైన గంగాధర్ వాస్మల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు బాధితున్ని వెంటనే మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉండడంతో కోలార్ కు రెఫర్ చేశారు. బాధితున్ని కోలార్ కు తీసుకెళుతుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఈ మేరకు ముదివేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టిఎన్ఎస్ఎఫ్ నేత రేవూరి వేణుగోపాల్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-నందలూరు : శనివారం టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ జన్మదిన వేడుకలలో భాగంగా నందలూరు టిడిపి నాయకులు ఆధ్వర్యంలో నందలూరు బస్టాండ్ కూడలిలో కేకులు కట్ చేసి అనంతరం నందలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్లు పండ్లు పేమెంట్లకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసు నుంచే తెలుగుదేశం పార్టీ వీర అభిమానిగా తెలుగుదేశం పార్టీ కోసం రాష్ట్రవ్యాప్తంగా అనేక పోరాటాలు చేశారని అంతే కాకుండా నందలూరు మండలంలో 2019 -24 మధ్యలో అనేక కార్యక్రమాలు ముందున్నారని వైసీపీ ప్రభుత్వంలో ఆయనపై అక్రమ కేసులు బనాయించిన కూడా వెనుకడుగు వేయకుండా పార్టీ కోసం కష్టపడిన వ్యక్తి వేణుగోపాల్ అన్నారు వేణుగోపాలకు ప్రభుత్వంలో ఏదో ఒక నామినేటెడ్ పదవి ఇవ్వాలని నందలూరు మండలం తరుపునుంచి కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్ ,నందలూరు సర్పంచ్ మోదపోతుల రాము, మదనమోహన్పురం సర్పంచ్ చుక్క యానాది, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జ్యోతి శివ, తెలుగు యువత నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సురేష్ ,నాగిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు గంధం గంగాధర్ పోటూరు గ్రామ అధ్యక్షులు ముమ్మడిశెట్టి రమేష్ ఉమ్మడి కడప జిల్లా గౌడ యూత్ అధ్యక్షులు రెడ్డి శేఖర్, బీసీ గురుకుల పాఠశాల చైర్మన్ ఇరి వేణుగోపాల్, బూత్ కన్వీనర్లు మనీ, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు ఎన్టీఆర్ శివ, కోన శివప్రసాద్, ఆర్ వి గోపాల్ పాల్గొన్నారు

స్వచ్ఛందంగా రక్తదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: బక్రీద్ పండగ సందర్భంగా రాజుపాలెం మండలంలోని కొర్రపాడు గ్రామంలో తలసేమియా చిన్నారుల కోసం ఫ్రెండ్స్ బ్లడ్ డోనార్స్ ఫౌండేషన్ ఫౌండర్ మొహమ్మద్ ఉమర్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో 25 మంది రక్తదాతలు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. తలసేమియా వ్యాధితో ఎంతో మంది చిన్నారులు నిత్యం బాధపడుతూ ఉంటారని అలాంటి వారిని ఆదుకోవడం కోసం ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని ఫౌండర్ ఉమర్ తెలిపారు. అలాంటి పిల్లలకు రక్తం ఇచ్చి కాపాడటం మనందరి కర్తవ్యంగా భావించాలని, తలసేమియా చిన్నారులు రక్తం దొరక్క ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. 15 నుంచి 20 రోజులకు ఒకసారి రక్తం ఇస్తే తప్ప ఆ చిన్నారుల మనగడ ముందుకు సాగదని అన్నారు. అలాగే ఈ రక్తదాన శిబిరం ఎన్ హెచ్ వి ఫంక్షన్ హాల్ లో నిర్వహించడానికి సహకరించిన హుస్సేన్ వల్లి కు ధన్యవాదా లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ కవిత, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సిస్టర్ స్వర్ణ, రామకృష్ణ తో పాటు ఫౌండర్ సభ్యులు పాల్గొన్నారు.

త్యాగానికి ఐక్యతకు ప్రతీక బక్రీద్

విశాలాంధ్ర-గాలివీడు : త్యాగాలకు, ఐక్యతకు ప్రతీక బక్రీద్ పండగని ముస్లిం సోదరులు కొనియాడారు. శనివారం మండల వ్యాప్తంగా బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయమే మసీదుకు వెళ్లి ప్రార్థనలు చేసిన అనంతరం ఈద్గా దగ్గరికి వెళ్ళి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ప్రతి ఒక్కరు ఇతరులకు దానాలను అందజేశారు.దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ త్యాగానికి, విశ్వాసానికి, కరుణ, ఐక్యతకు ప్రత్యేకతగా నిలిచే బక్రీదు పండుగను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకున్నారు.

భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

విశాలాంధ్ర- మదనపల్లె : మదనపల్లె పట్టణంలో శనివారం భక్తిశ్రద్ధల మధ్య బక్రీద్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. మదనపల్లె పట్టణంలోని వేలాది మంది ముస్లిం మైనార్టీ సోదరులు స్థానిక బెంగళూరు రోడ్డులోని ఈద్గా వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ప్రత్యేక ప్రార్థనల్లో మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ భాష, హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్, వైఎస్ఆర్సీపి మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త నిసార్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్, మాజీ ఎమ్మెల్యే నవాజ్ బాష తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ ఇస్లాం ప్రవక్త ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ జరుపుకుంటామని, ఈ పండగ సందర్భంగా ముస్లిం సోదరులు ఖుర్బానీని మూడు భాగాలుగా చేసి ఒక భాగం తమకు, మరో భాగాన్ని బంధువులకు, ఇంకో భాగాన్ని పేదలకు పంచిపెట్టి అందరూ సమానంగా వేడుకగా ఈ పండుగను జరుపుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

వృద్ధురాలు ఆత్మహత్య

విశాలాంధ్ర-మదరపల్లె: అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధురాలు ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన శనివారం వాల్మీకిపురం మండలంలో చోటుచేసుకుంది. వాల్మీకిపురం పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని విఠలం గ్రామానికి చెందిన నరసింహులు భార్య యల్లమ్మ (65) గత కొంతకాలంగా అల్సర్, క్యాన్సర్ జబ్బులతో బాధపడుతోంది. కుటుంబ సభ్యులు ఆమెకు పలు హాస్పిటల్ లో చికిత్స చేయించారు. అయినా జబ్బు నయం కాలేదు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన యల్లమ్మ విషపూరితమైన గన్నేరు పప్పు తిని ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు బాధితురాలిని వెంటనే మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించడంతో మృతి చెందింది.

ప్రజా సమస్యలకోసం పోరాటం ఆగదు,!!

కమ్యూనిస్టులను ప్రజలు చూస్తుండగానే పీలేరు సిఐ అవమానించడం సబబు కాదు -సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లె:- ప్రజా సమస్యలకోసం బాదితులతో పాటు పోలీసు స్టేషన్ కు వెళ్లిన సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ ను బాదితుల ముందే పీలేరు పోలీసు స్టేషన్ లో ఉన్నతాధికారుల మెప్పు కోసం సిఐ అవమానించిన ఘటటను తీవ్రంగా ఖండిస్తూమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యం.సాంబశివ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలు చెప్పుకునే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది. వాటిని వినడానికి, పరిష్కరించడానికి ఉన్న పోలీసు వ్యవస్థ ప్రజాస్వామ్యానికి రక్షకులుగా ఉండాలి. కానీ, విద్యావంతుడై, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న సీపీఐ నాయకుడిని అవమానించడం, మాటలు తప్పి మాట్లాడడం, సిఐ అధికారాన్ని దుర్వినియోగించడం తీవ్రంగా ఖండిస్తూమని తెలిపారు . ఈ ఘటనపై మేము జిల్లా ఎస్పీ గారిని కలిసి, విచారణ జరిపించి, సంబంధిత సీఐ పై కఠగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. అలాగే, పోలీసు శాఖలో ప్రజా సమస్యల పట్ల నైతిక బాధ్యత, గౌరవం పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని,ఈ విషయం మీద మా పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, హక్కుల సంఘాలకు, ప్రజాసంఘాలకు తెలియజేస్తామని అన్నారు. పోలీసు వ్యవస్థ పట్ల ప్రజల్లో నమ్మకం తక్కువ అవ్వకూడదబి, ప్రజాస్వామ్యం రక్షణ కోసం కమ్యూనిస్టులు పనిచేస్తున్నారని, పజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ తరపున పోరాటం సాగిస్తున్నామన్నారు.

మారెమ్మ ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర -రాజంపేట: నాగిరెడ్డిపల్లిలో కొలువైన శ్రీ మారమ్మ తల్లి ఆలయంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. మారమ్మ జాతర మహోత్సవంలో భాగంగా శనివారం ఉదయం ప్రత్యేక పూజలు అనంతరం మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జంబు సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జంబు సూర్యనారాయణ మాట్లాడుతూ జాతర మొత్సాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు దుర్గారెడ్డి ధనుంజయ నాయుడు గోపాల్ అరిగే హరిబాబు నారాయణ మహేష్ పవన్ కుమార్ దండు నాగేశ్వరరావు సుబ్బ నరసయ్య వెంకటేష్ బాబు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

చైర్మెన్ ముక్కా రూపానందరెడ్డి ఆధ్వర్యంలో

తరలిన తెలుగు సైన్యం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యర్రగుండ్ల జయప్రకాష్ శనివారం కడప లో మాధవి కన్వెన్షన్ సెంటర్ లో శనివారం ఉదయం ఉమ్మడి కడప జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) ఛైర్మెన్ గా పదవి భాద్యతలు చేపడుతున్న శుభ సందర్భంగా కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి తనయులు విశాల్ రెడ్డి, సాయివికాస్ రెడ్డి అద్వర్యంలో ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుంచి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ సైన్యం తరలివెళ్లారు. ఈ సందర్భంగా రూపానందరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసిన యర్రగుండ్ల జయప్రకాష్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక రాజకీయ ప్రాధాన్యం కల్పించి కడప జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) ఛైర్మెన్గా ఎంపిక చేశార న్నారు. ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, తిరుపతి శేఖర్, కొలవల సుబ్బరామిరెడ్డి, యర్రగుండ్ల నీలకంఠయ్య, సంగరాజు రవికుమార్ రాజు, కమతం నాగ రాజు, నాగినేని వెంకటరమణ, కంచిరాజు రామరాజు, ఎస్వి గోపాల్, సాలాపక్షి చంద్రశేఖర్ పెద్ద ఎత్తున తరలివెళ్లి ప్రమాణ స్వీకారోత్సంలో పాల్గొన్నారు.

ఆలయానికి సిమెంట్ వితరణ



విశాలాంధ్ర -వీరబల్లి : మండలంలోని సీతంపేటకు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగ సమితి రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలంలో ఉండే తాటి గుంటపల్లి పంచాయతీలో ఉండే వెంకటరాజు నాయనవారి పల్లి శ్రీ కోదండ సీతారామాలయం గుడి నిర్మాణం కోసం తన వంతు సాయం 200 బస్తాలు సిమెంట్ ఇవ్వడం జరిగింది దాదాపు 70 వేల రూపాయలు ఇలాంటి మనసున్న మహారాజు ముందుకు రావడం చాలా గొప్ప విషయం మీలాంటి నాయకుడు తాటి గుంటపల్లి పంచాయతీలో ఉండడం మేము చేసుకున్న అదృష్టం శ్రీరాముడు ఆశీస్సులు కుటుంబం పైన ఎప్పుడూ ఎల్లప్పుడు ఉండాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ వెంకటరాజు కోదండ రామస్వామి ఆలయానికి 200 బస్తాలు సిమెంటు ఇవ్వడం ఎంతో గర్వకారణమని ఎవరైనా దాతలు ఆలయ నిర్మాణం కోసం సహకరించాలని గ్రామస్తులు తెలిపారు.

బీసీకి రాజ్యాంగ పదవి రావడం గర్వకారణం

- బుస్సా నాగరాజ గౌడ్

- పీలేరు ఎంఎంసి చైర్మన్ పురం రామ్మూర్తి ని ఘనంగా సన్మానించిన బుస్సా నాగరాజ గౌడ్ బృందం

విశాలాంధ్ర-పీలేరు : వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ పురం రామ్మూర్తి ని చిత్తూరు పార్లమెంట్ టిడిపి ఈడిగ బిసి సాధికార సమితి అధ్యక్షులు బుస్సా నాగరాజ గౌడ్, చిత్తూరు జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షులు యాలపల్లి దీనదయాల్, చిత్తూరు జిల్లా గౌడ సంఘం యువసేన ప్రధాన కార్యదర్శి వేపాకుల మురళీ గౌడ్, పూతలపట్టు గౌడ సంఘం నాయకులు తుమ్మల నాగరాజ గౌడ్ లు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బుస్సా నాగరాజ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఒక బీసీ వ్యక్తి మా శ్రేయోభిలాషులు పురం రామ్మూర్తికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా రాజ్యాంగ పదవి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రథసారథి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి అదేవిధంగా పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి మా ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో మా శ్రేయోభిలాషులు పురం రామ్మూర్తి మరింత ఉన్నత పదవులు అలంకరించాలని కోరారు.

ఐదు మంది పేకాటరాయుళ్లు అరెస్ట్

రూ.37,300 నగదు స్వాధీనం

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల పరిధిలోని ముడుంపాడు పంచాయతీ తిమ్మారెడ్డిగారిపల్లి సమీపంలో పేకాట స్థావరంపై మండల ఎస్సై ముత్యాల శ్రీనివాసులు సిబ్బందితో వెళ్లి దాడి చేసి ఐదు మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 37,300 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్

విశాలాంధ్ర-సంబేపల్లె: దాన గుణాలకు త్యాగాలకు ప్రతీక బక్రీద్ అని ముస్లిం పెద్దలు పేర్కొన్నారు. శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని దేవపట్ల, ఎస్ సోమవారం, శెట్టిపల్లి, గున్నికుంట్ల,దుద్యాల, పిఎన్ కాలనీ, మోట కట్ల, రౌతుకుంట, ఎర్రగుంట్ల గ్రామాల ముస్లిం సోదరులు ఉదయం నుండే ఈద్గాల వద్దకు వెళ్లి ఘనంగా ప్రార్థనలు చేశారు. బక్రీద్ త్యాగానికి దాతృతానికి ప్రతిక అల్లా నేర్పడని అందుకు అనుగుణంగా బక్రీద్ పండుగను జరుగుకుంటామని సహనం ఓర్పు దాతృత్వానికి త్యాగానికి ప్రతిగా అల్లా తన శరీరంలోని మాంసాన్ని దానం చేశారన్నారు. ముస్లిం సోదరులు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ పేదలకు, బంధువులకు, స్నేహితులకు మాంసాహారాన్ని పంచిపెట్టారు.

వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల పరిధిలోని ముడుంపాడు గ్రామం ఆరోగ్య పురం నందు వెలసిన శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి ఆలయ అర్చకులు అమృనాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే స్వామివారికి ప్రత్యేక పూల అలంకరణ, అభిషేకము,తదుపరి స్వామివారికి నైవేద్యం సమర్పించడం జరిగింది వచ్చిన భక్తులు సోమవారం దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగింది.గోపాల్ నాయక్ సుమలత సుదర్శన్ నాయక్ అంబికా సోనీ కుటుంబ సభ్యులు స్వామివారికి అభిషేక పాత్రను కానుకగా సమర్పించుకున్నారు.

ఊటుకూరులో ఘనంగా అంకాలమ్మ జాతర

యల్లటూరుకు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

విశాలాంధ్ర -రాజంపేట : మండల పరిధిలోని ఊటుకూరు గ్రామంలో శనివారం అంకాలమ్మ జాతర ఉత్సవాన్ని గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి గ్రామంలోని మహిళలు అంకాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేకంగా కుంకుమార్చన నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో మూడు రోజులు పాటు ఈ ఉత్సవ కార్యక్రమం నిర్వహిస్తారు. గ్రామంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. ఆదివారం జాతర నిర్వహణ ఉంటుందని తెల్లవారుజామున మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారికి పొంగుబాళ్లు సమర్పిస్తారన్నారు. అంకాలమ్మ కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంలా అమ్మవారిని గ్రామస్తులు మొక్కుతారు. మూడు రోజులు పాటు నిర్వహించే ఈ జాతరలో గ్రామానికి నలుమూలల నుంచి భక్తులు హాజరై అమ్మవారిని విశేషంగా దర్శించుకుంటారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన జనసేన నేత యల్లటూరు శ్రీనివాసరాజును గ్రామస్తులు పెద్ద ఎత్తున బాణాసంచా పిలుస్తూ స్వాగతం పలికారు. అనంతరం శ్రీనివాసరాజు, శివరాజులను శాలువా వేసి సత్కరించారు.

టిడిపిలో చేరే వారి వివరాలను కేంద్ర కార్యాలయానికి తెలియజేయాలి

విశాలాంధ్ర-పులివెందుల: తెలుగుదేశంపార్టీలో చేరే వారి వివరాలను తప్పని సరిగా కేంద్ర కార్యాలయానికి తెలియజేయాలని ఆ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు మద్దూరు వెంకట రామిరెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఇతర పార్టీల నాయకులను టీడీపీలోకి జాయిన్ చేసుకునేముందు తప్పని సరిగా వారి గురించి కేంద్ర కార్యాలయానికి తెలియజేయాలని, వారి గురించి పూర్తిగా కేంద్ర కార్యాలయం విచారణ చేసిన తర్వాత పార్టీ అనుమతితో వారిని పార్టీలోకి ఆహ్వానించాల్సి ఉంటుందన్నారు. . ఈ విషయంను తెలుగుదేశం పార్టీలో వివిధ హోదాలలో ఉన్నటువంటి నాయకులందనూ గమనించాలని ఆయన కోరారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణంలోని తాడిపత్రి - ప్రొద్దుటూరు రహదారిలో ఉన్న బైపాస్ రోడ్డు సమీపంలో ఉన్న ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శనివారం స్థానిక ఆస్థాన ఏ గౌసియా దర్గా పీఠాధిపతి ప్రభుత్వ ఖాజీ సయ్యద్ షా గౌస్ పిరాకాద్రి బక్రీద్ యొక్క త్యాగం గురించి ఆయన వివరించారు. ఈ సందర్భంగా భక్తులు చుట్టుప్రక్కల గ్రామాల నుంచి భారీగా తరలివచ్చి ఈద్గా మైదానంలో ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో బక్రీద్

విశాలాంధ్ర - రామాపురం : మండలంలోని ముస్లిం మైనార్టీ సోదరులు బక్రీద్ (ఈద్-ఉల్ ఆదా) పండగ వేడుకలను ఘనంగా చేరుకున్నారు గువ్వల చెరువు నీలకంఠరావుపేట ఉడుము వారి పల్లి రామాపురం హసనాపురం పకీరుపల్లి ఏకిలపల్లి ముస్లిం సోదరులు శనివారం ఉదయం ఈద్గాల వద్దకు వెళ్లి ఘనంగా ప్రార్థనలు చేశారు బక్రీద్ త్యాగానికి దాతృతానికి ప్రతిగా అల్లా నేర్పడని మత గురువులు ముస్లిం సోదరులకు ప్రబోధించారు అందుకు అనుగుణంగా బక్రీద్ పండుగను జరుగుకుంటామని సహనం ఓర్పు దాతృత్వానికి త్యాగానికి ప్రతిగా అల్లా తన శరీరంలోని మాంసాన్ని దానం చేశారని తెలిపారు ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకొని స్నేహితులకు బంధువులకు పేద ప్రజలకు మాంసాన్ని పంచిపెట్టారు

బక్రీద్ త్యాగం దాతృత్వం విలువలను నేర్పుతుంది

విశాలాంధ్ర -నందలూరు : ముస్లింల పవిత్ర పండుగ బక్రీద్(ఈద్ అల్-అధా) త్యాగం, దాతృత్వం, సహనం విలువలను నేర్పుతుందని ముస్లిం సోదరులు భావిస్తారు. మండలంలో శనివారం బక్రీద్ పండుగను అత్యంత ఘనంగా నిర్వహించుకున్నారు. నాగిరెడ్డిపల్లి గ్రామ జామియా మసీద్ ప్రాంగణంలో ఉన్న ఈద్గా నందు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలతో ఈ సద్దులతో ప్రారంభమై ప్రత్యేక ప్రార్థనలతో ముగిసినది. అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముఖ్యంగా ముస్లింలు ఈ పండుగ నాడు తమకు తోచిన రీతిలో పేదలకు వివిధ రకాలుగా సహాయ సహకారాలు అందించారు.

పన్ను మార్పు అక్రమార్కులపై చర్యలు చేపట్టాలి

పిచ్చమ్మ ఇంటి పన్ను పేరు మార్పు అక్రమంపై ఈ నెల 9న మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద నిరసన

సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకట శివ

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప మున్సిపల్ కార్పొరేషన్ లో ఎటువంటి డాక్యుమెంట్ అప్లోడ్ చేయకుండా అక్రమంగా ఇంటి పన్ను మార్పు చేసిన సంబంధిత అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని, యధావిధిగా భూమన వెంకటసుబ్బయ్య పేరున ఇంటి పన్ను వచ్చే విధంగా తగు చర్యలు వెంటనే చేపట్టాలని 9వ తేదీన సోమవారం ఉదయం 10 గంటలకు కడప మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన చేపడుతున్నట్లు సిపిఐ నగర కార్యదర్శి యన్.వెంకట శివ తెలిపారు. సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వెంకట శివ మాట్లాడుతూ కడప శివానందపురంలో దళిత వృద్ధురాలు భూమన పిచ్చమ్మ ఇంటిని అక్రమంగా కూల్చివేయడంలో పాలు పంచుకున్న చెన్నూరు బాల గురవయ్య తన కొడుకు బాల కుమార్ పేరు పై రిజిస్టర్ చేసుకునేందుకు కడప మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఎలాంటి ధ్రువ పత్రాలు లేకుండానే అక్రమంగా తమ పేరుపై మార్పించుకోవడం అడ్డగోలు అవినీతికి పరాకాష్ట అని విమర్శించారు. లంచాలకు కక్కుర్తి పడిన ఒకరిద్దరూ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా బి .వెంకటసుబ్బయ్య పేరున ఉన్న ఇంటి పన్నును అక్రమంగా అడ్డగోలుగా ఎటువంటి దస్తావేజులు పొందకుండా సి. బాల గురవయ్య పేరున మార్పు చేసిన సంబంధిత అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. శివానందపురం డోర్ నెంబర్ 86/113 లో నివాసం ఉంటున్న భూమన పిచ్చమ్మ , వారి కుమారుడు వెంకటసుబ్బయ్య పేరుపై 2006 సంవత్సరం నుండి పన్నులు చెల్లిస్తున్నారని, 2013 నుంచి 2022 వరకు వెంకటసుబ్బయ్య పేరు పై పన్ను వస్తున్న ఆధారాలున్నాయని,2023 సంవత్సరంలో బాల గురవయ్య పేరుపై అక్రమంగా పన్ను మార్పు చేయడం దుర్మార్గమన్నారు.మున్సిపల్ ఇంటి పన్ను, నీటి పన్ను లను బి.వెంకట సుబ్బయ్య పేరున మళ్లీ యధాస్థితికి తీసుకురావాలని కోరుతూ మే 22వ తేదీన మరియు జూన్ 2వ తేదీన మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించామన్నారు. పన్ను పేరు మార్పులో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ, అక్రమంగా పన్ను మార్చిన సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద జరుగుతున్న నిరసన కార్యక్రమం లో రాజకీయ, ప్రజా సంఘాల అఖిల పక్ష నాయకులందరూ హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కె.మునయ్య, ఏపీ గిరిజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు బ్రహ్మం, శంకర్ నాయక్, నరసమ్మ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ

విశాలాంధ్ర-వాల్మీకిపురం: జిల్ హజ్ మాసంలో దైవ ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలాం అల్లాహ్ ప్రసన్నత కోసం మహోజ్వల త్యాగం చేసి పరిపూర్ణ విశ్వాసాన్ని నిరూపించుకున్న చారిత్రక దినం బక్రీద్ను మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు బక్రీద్ పండుగను పురస్కరించుకుని శనివారం ఉదయం 6 గంటలకే ముస్లింలంతా మాకుమ్మడిగా గీతాలాపనలు చేస్తూ ఉదయం 6.30 గంటలకు అంతా ఆయా ఈద్గాల వద్దకు చేరుకుని సామోహిక బక్రీద్ ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ముస్లింల మత గురువులు, ఇమామ్లు బక్రీద్ పండుగ విశిష్టత, మానవుడు చేయాల్సిన సేవా కార్యక్రమాలతో పాటు ధాన ధర్మాల గురించి ముస్లింలకు తెలియ జేశారు తదుపరి ముస్లింలు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు. చిన్న పెద్ద తేడాలు లేకుండా నిరుపేదలకు దానధర్మాలు చేశారు. అలాగే స్థానిక సయ్యద్ ఖాజాపీర్ మస్తాన్ వల్లి దర్గాలో ముస్లింలు, మత పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు చేసి దర్గాకు పూజచాదర్లను సమర్పించుకున్నారు నమాజు కార్యక్రమం అనంతరం సాయంత్రం పెద్దల సమాధుల వద్దకు ముస్లింలు వెళ్లి వారి వారి పెద్దల సమాధుల వద్ద మల్లిపూలను చల్లి ప్రార్ధనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పట్టణంలోని ముస్లింలు యువకులు, మతపెద్దలు పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీవో అధ్యక్షునికి పితృ వియోగం

విశాలాంధ్ర-సంబేపల్లె:ఏపి ఎన్జీవో రాయచోటి తాలూకా శాఖ అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డికి పితృ వియోగం కలిగింది. వారి తండ్రి దండు కృష్ణారెడ్డి(80) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. స్వగ్రామమైన సంబేపల్లె మండలం గుట్టపల్లె గ్రామం అంకిరెడ్డిగారిపల్లెలో శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు,పలు ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులు కృష్ణారెడ్డి మృతిపట్ల సంతాపం తెలిపారు. వెంకటేశ్వర రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యుడు యర్రపురెడ్డి విశ్వనాథ రెడ్డి, వైద్యమిత్రల సంఘ నాయకుడు కొండేటి ప్రసాద్ నాయుడు, యండపల్లె ప్రాధమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సిహెచ్ఓ లలిత కుమారి తదితరులు నివాళులు అర్పించారు.

ఘనంగా బక్రీద్ వేడుకలు

విశాలాంధ్ర-కలికిరి: జిల్ హజ్ మాసంలో దైవ ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలాం అల్లాహ్ ప్రసన్నత కోసం మహోజ్వల త్యాగం చేసి పరిపూర్ణ విశ్వాసాన్ని నిరూపించుకున్న చారిత్రక దినం బక్రీద్, మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు బక్రీద్ పండుగను పురస్కరించుకుని శనివారం ఉదయం 6 గంటలకే ముస్లింలంతా మాకుమ్మడిగా గీతాలాపనలు చేస్తూ ఉదయం 6.30 గంటలకు అంతా ఆయా ఈద్గాల వద్దకు చేరుకుని సామోహిక బక్రీద్ ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ముస్లింల మత గురువులు, ఇమామ్లు బక్రీద్ పండుగ విశిష్టత, మానవుడు చేయాల్సిన సేవా కార్యక్రమాలతో పాటు ధాన ధర్మాల గురించి ముస్లింలకు తెలియ జేశారు తదుపరి ముస్లింలు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు. చిన్న పెద్ద తేడాలు లేకుండా నిరుపేదలకు దానధర్మాలు చేశారు. నమాజు కార్యక్రమం అనంతరం సాయంత్రం పెద్దల సమాధుల వద్దకు ముస్లింలు వెళ్లి వారి వారి పెద్దల సమాధుల వద్ద మల్లిపూలను చల్లి ప్రార్ధనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పట్టణంలోని ముస్లింలు యువకులు, మతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

త్యాగం సహనంకు చిహ్నంగా బక్రీద్

విశాలాంధ్ర-రాయచోటి:బక్రీదు పండగ త్యాగం సహనం గుర్తుగా ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకొన్నారు. త్యాగం సహనం ఈ రెండు బక్రీద్ పండగ ఇచ్చే సందేశాలు. బక్రీద్ పండగ సందర్భంగా ముస్లిం సహోదరులందరికీ బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాయచోటి పట్టణంలోని ఈద్గా నందు బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ దైవప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లిం సోదరులందరూ బక్రీద్ పండగ చేసుకుంటారని, అల్లా ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని తెలిపారు. రాయచోటి, చుట్టుపక్కల ప్రాంతాల్లో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో పండును ఘనంగా జరుపుకున్నారు.

రేవూరికీ నామినేటెడ్ పదవి ఇవ్వాలి: టిఎన్ఎస్ఎఫ్

టిఎన్ఎస్ఎఫ్ ఘనంగా విద్యార్థినేత రేవూరి వేణుగోపాల్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర -రాజంపేట: యువ విద్యార్థినేత,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర ప్రోగ్రామ్స్ కమిటీ కో- ఆర్డినేటర్ రేవూరి వేణుగోపాల్ పుట్టినరోజు సందర్భంగా టిఎన్ఎస్ ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ ఆధ్వర్యంలో పేదలకు భోజనం ప్యాకెట్లు పెంచుతూ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోలి శివకుమార్, రెడ్డి శేఖర్ మాట్లా డుతూ విద్యార్థి దశలోనే టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో చేరి విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాలు చేస్తూ,వైకాపా ప్రభుత్వం అనేక రకాలుగా బెదిరింపులకు పాల్పడుతూ అక్రమ కేసులు బనాయించిన వెన్ను చూపకుండా పోరాటం చేసిన వ్యక్తి రేవూరి వేణుగోపాల్ అని ఈ సందర్భంగా తెలియజేశారు.విద్యార్థి వ్యతిరేక విధానాలపై నిరంతరం రాజీ లేని పోరాటాలు చేసిన వ్యక్తి రేవూరి వేణుగోపాల్ అన్నారు.పార్టీకి చేసిన వారి సేవలను గుర్తించి రాష్ట్రస్థాయి నామినేటెడ్ ప్రోటోకాల్ పదవిని వారికి ఇవ్వాలని పోలి శివకుమార్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత నాయకులు పాండు రాజు, శ్రీనివాసులు, పార్టీకి సంబంధించిన నాయకులు పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-గాలివీడు : మండల కేంద్రం పెద్దూరు బ్రాహ్మణవీధిలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు రంగనాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ప్రీతికరమైన రోజు శనివారం కావడంతో భక్తులు పెద్దఎత్తున దర్శించుకున్నారు. తెల్లవారుజామున శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి మూలవిరాట్ మూర్తి, క్షేత్రపాలకుడుగా ఉన్న దక్షిణ ముఖ శ్రీ ఆంజనేయస్వామి వార్లకు పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి, అభిషేకాల నిర్వహించారు. దర్శనానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఆరుగురు విద్యార్థులు ప్రతిభ పురస్కారాలకు ఎంపిక

విశాలాంధ్ర-గాలివీడు : మండలంలోని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలకు చెందిన 6 గురు విద్యార్థులు ప్రతిభ పురస్కారాలకు ఎంపికైనట్లు మండల విద్యాధికారులు తెలిపారు. వారిలో అనోఫియా (రవిచంద్ర స్కూల్), మూడే జతిన్ చౌహాన్ (రాయలసీమ స్కూల్), ఎస్.మహమ్మద్ ముజీబ్ (హర్ష స్కూల్), పి.జయవర్ధన్ (హర్ష స్కూల్), ఎం.మీనాక్షి, (జిల్లా పరిషత్ హైస్కూల్, నూలివీడు) చింతకుంట నాగశృతి, (జిల్లా పరిషత్ హైస్కూల్, గాండ్లపల్లి) పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ పురస్కారాలకు ఎంపికైనట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసి విద్యలో నాణ్యత మరియు నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డులను ప్రధానం చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

తమటంవారి పల్లెలో తాగునీటి సమస్య పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : తమటం వారి పల్లి తాగునీటి బోరు మోటారు కాలిపోయి నెల రోజుల అవుతున్న అదికారులకు చెప్పిన పట్టించు కోవడం లేదని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి కోసం దళితులు వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్ళి తెచ్చుకుంటూ నానా అవస్తలు పడుతున్నారన్నారు. అదికార పార్టీ నాయకులకు అధికారులకు దళితుల సమస్యలు పట్టవా అని ఆయన విమర్శించారు. దళితులను ఓట్లకు మాత్రమే వాడుకోవడం తప్పా వారి సమస్యలు పట్టవా అని ఆయన అన్నారు. కనీసం వాటర్ ట్యాంకర్లు కూడ పంపలేదని ఆయన ఆరోపించారు. ఇక్కడ దళితులు కొత్తగా బోరులు వేయమని అడగలేదు లేదా వెలిగల్లు ప్రాజెక్టు నుండి పైపులైన్ వేయమని అడగలేదు కేవలం బోరు మోటారు కాలిపోయింది దానిని రిపేరు చేయించుమని బ్రతిమాలి నా కనికరం చూపలేదు అన్నారు. తెలుగుదేశం పార్టీకి మేము ఓట్లు వేసిన పాపానికి ఈ రోజు ఈ గతి పట్టింది అన్నారు. గతంలో కూడ ఇదే బోరు మోటారు కాలిపోతే దళితులే చందాలు వేసుకొని రిపేరు చేయించుకున్నారన్నారు. ఇంటి పన్ను కరెంట్ బిల్లు మేము కడుతున్నాం కదా అన్నారు దళితుల పట్ల వివక్ష చూపడం తగదు అన్నారు. ఇప్పుటికైన అదికారులు అదికార పార్టీ నాయకులు స్పందించి తాగునీటి సమస్య పరిష్కారం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న రాయలసీమ ప్రాజెక్టులు

రెండో దశ పనులు పూర్తి చేయకుండానే కోట్లు కొల్లగొట్టే పథకానికి ప్రణాళికలు

గాలి చంద్ర సిపిఐ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ నెల్లూరు ప్రకాశం జిల్లాల నీటి కొరతకు శాశ్వత పరిష్కారం అంటూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో తెలుగు తల్లికి జల హారతి పేరుతో 80112 కోట్ల అంచనా వ్యయంతో గోదావరి బనకచర్ల ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టి 80 వేల కోట్లు కొల్లగొట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని ఇవేవీ రాయలసీమ త్రాగు సాగు నీటి కష్టాలు తీర్చడం కోసం కాదని అధికార పార్టీ నేతల ఆర్థిక లోటును పార్టీ చేసుకోవడం కోసమేనని వారు విమర్శించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పెండింగ్ లో ఉన్న రాయలసీమ ప్రాజెక్టుల పూర్తికి నిధులు కేటాయించి సత్వరం పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. నీటి వివాదాలను జటిలం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం నికరజలాలకు పొంచి ఉన్న ప్రమాదం పెడచెవిన పెడుతున్న కూటమి ప్రభుత్వం కృష్ణ నీటి వివాదాలపై ఏర్పాటైన బచావత్ ట్రిబ్యునల్ 75% నీటి లభ్యత ఆధారంగా 2130 టీఎంసీలుగా లెక్కగట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు 811 టీఎంసీలు, కర్ణాటక 734, మహారాష్ట్ర 585 టీఎంసీలు పూర్తి అయిన, నిర్మాణ దశలో ఉన్న ప్రాజెక్టుల వారీగా కేటాయించగా మిగులు జలాలను వాడుకునే వెసులుబాటును దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కు కల్పించిందన్నారు. ఎగువ రాష్ట్రాలు తమకు కేటాయించిన నీటిని వాడుకున్న తర్వాతే కిందికి వదులుతామని అందుకోసం అనుమతి లేని ప్రాజెక్టులను నిర్మించుకుంటామని ఒకవైపు వాదిస్తున్నాయన్నారు. నీటి వివాదాలపై మరోమారు ఏర్పాటు అయిన బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ మిగులు జలాలను కూడా లెక్క గట్టి మూడు రాష్ట్రాలకు పంపిణీ చేసి మిగులు జలాలపై ఆధారపడి నిర్మిస్తున్న గాలేరు నగరి హంద్రీనీవా వెలుగొండ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు చేయకుండా మొండి చేయి చూపించడాన్ని వ్యతిరేకిస్తూ ట్రిబ్యునల్ నిర్ణయాన్ని అమలు చేయవద్దంటూ సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగా విచారణలో కేంద్ర ప్రభుత్వ వైఖరి దాఖలు చేయాలని కోర్టు ఆదేశాల ప్రకారం మోడీ ప్రభుత్వం ట్రిబ్యునల్ తీర్పు యధావిధిగా అమలుచేసి రాయలసీమ నోట్లో మట్టి కొట్టడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పడమే కాకుండా కర్ణాటక ఎన్నికల్లో లబ్ది కోసం మోడీ ప్రభుత్వం ఎగువ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హెూదా కల్పించిందని, తెలంగాణ ఎన్నికల లబ్ధి కోసం మరో మారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు కేటాయించిన నీటిని పున సమీక్ష చేయాలంటూ వివాదాస్పద బ్రిజేష్ కుమార్ కు ట్రిబ్యునల్ కు కట్టబెట్టి ఆంధ్రప్రదేశ్ అందులో అత్యంత వెనుకబడిన రాయలసీమకు తీరని అన్యాయానికి ఒడిగట్టిన బిజెపితో జతకట్టిన చంద్రబాబు ప్రభుత్వం పొంచి ఉన్న నీటి వివాదాలపై దృష్టి సారించి నీటి హక్కులు కాపాడాల్సిన బాధ్యతను విస్మరిస్తోందన్నారు. 1994 నుంచి 2004 వరకు చంద్రబాబు పాలనలో ముఖ్యంగా రాయలసీమ ప్రాజెక్టు పనుల్లో పురోగతి లేక నీటి కేటాయింపులు పొందలేక పోయామన్న వాస్తవాన్ని గ్రహించకుండా పొంచి ఉన్న నీటి ప్రమాదాలను గుర్తించి ప్రాజెక్టులు సత్వరం పూర్తి చేయకపోతే మరో మరో రాయలసీమ నీటి హక్కును శాశ్వతంగా కోల్పోయే ప్రమాదం ఉన్నదన్నారు. జాతీయ హెూదా కలిగిన పోలవరం ప్రాజెక్టును పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో పూర్తి సామర్థ్యంతో నిర్మించి గోదావరి కృష్ణా డెల్టాలు స్రీకరించడం ద్వారా కృష్ణా డెల్టాకు శ్రీశైలంలో ఉన్న క్యారీ ఓవర్ నీళ్లను రాయలసీమకు సర్దుబాటు చేసి రాయలసీమలో నిర్మాణంలో ఉన్న గాలేరు నగరి, హంద్రీనీవా, తెలుగు గంగ, వెలుగొండ, రాజోలి రిజర్వాయర్ పనుల పూర్తికి తగినన్ని నిధులు కేటాయించి, వాటికి అనుబంధంగా పంట కాలువ నిర్మాణం చేపట్టి ప్రతి ఎకరాకు సాగునీరు ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించడానికి అన్ని విధాల అవకాశాలున్నాయన్నారు. ఇంకా వీలైతే ప్రభుత్వం బేషజాలకు పోకుండా గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి రాయలసీమను దుర్భిక్ష రహిత ప్రాంతంగా మార్చడం కోసం 5829.15 కోట్ల అంచనా వ్యయంతో, రోజుకు మూడు టీఎంసీల సామర్థ్యంతో శ్రీశైలం వెనక జలాలను, సంగమేశ్వర ఎత్తిపోతల పథకం ద్వారా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ దిగువన కలిపేందుకు 80000 క్యూసెక్కు ల సామర్థ్యానికి, గాలేరు నగరి ప్రధాన కాలువ 30 వేల క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచి సముద్రంలో కలిసే వరదను ఒడిసిపట్టి తక్కువ సమయంలో ఎక్కువ నీటిని తరలించే పథకాన్ని చేపట్టి కొంత పనులు కూడా జరిగిన నేపథ్యంలో పెండింగ్లో ఉన్న పనుల పూర్తికి ముఖ్యంగా రాయలసీమ ఎత్తిపోతల పథకానికి, గాలేరు నగరి రెండో దశ పనుల పూర్తికి అవసరమైన అనుమతులను కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పూర్తి చేయాలన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయకుండా పాలక ప్రభుత్వాలు మారిన ప్రతి సందర్భంలో నూతన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయడం పై పైన మట్టి తవ్వే పనులు చేపట్టి తద్వారా ప్రజాధనాన్ని లూటీ చేసి అధికార పార్టీ నేతల ఆర్థిక లోటును భర్తీ చేసుకోవాలని చూస్తే భావితరాలు క్షమించవన్నారు. రాష్ట్రంలో పాలక ప్రభుత్వం అనాలోచితంగా ముందుకు పోతుంటే మేమేం తక్కువ కాదు అన్నట్లు కడప నగరంలో త్రాగునీటి ఎద్దడి నివారణకు 572.76 కోట్ల అంచనా వ్యయంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో 151.25 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ 255.75 కోట్లు, నగరపాలక సంస్థ 21.68 కోట్లు సమన్వయ సహకారంతో బ్రహ్మం సాగర్ నుండి 1.5 టీఎంసీల సామర్థ్యంతో ఎత్తిపోతల పథకానికి దానికి పెట్టిన ముద్దు పేరు అమృత్ 2.0 పేరుతో ప్రజల సొమ్ము పాలకులపాలు అన్న చందంగా ప్రాజెక్టును రూపొందించారన్నారు. ఒకవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కడప వరకు గాలేరు నగరి పనులు పూర్తి చేయడానికి1000 కోట్లు ఖర్చు చేయనున్నట్లు చెప్పడం అంటే త్వరలో 100% గ్రావిటీతో కడప సమీబానికి నీళ్లు వస్తున్నాయని కాదా ? అని వారు ప్రశ్నించారు. బ్రహ్మం సాగర్ కైనా, గండికోట కైనా, ఆది నిమ్మాయ పల్లె ఆనకట్టకైనా నీళ్లు రావాల్సింది బనకచర్ల నుండే అలాంటప్పుడు గ్రావిటీ అవకాశం వదులుకొని ఎత్తిపోతల పథకం ఎందుకు కావాలంటున్నట్లు అని ప్రశ్నించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కడప నగరం వై వి యు కొప్పర్తి లేపాక్షి నాలెడ్జి హబ్బు నీటి అవసరాల కోసం సోమశిల వెనక జలాల నుండి చేపట్టిన ఎత్తిపోతల పథకానికి కొంత నిధులు ఖర్చు చేసి మన కడప బైపాస్ రోడ్డులో పడి ఉన్న పైపులు ఎందుకు ఉపయోగించుకోకూడదు అన్నారు. పాలక ప్రభుత్వాల విధానాలు ప్రజల అవసరాలు తీర్చే విధంగా ఉండాలి తప్ప ప్రజల అవసరాలను పణంగా పెట్టి పాలకుల జేబులు నింపే పథకాలుగా మారకూడదన్నారు. సమావేశంలో సిపిఐ నగర్ కార్యదర్శి ఎన్ వెంకట శివ సహాయ కార్యదర్శి కే సి బాదుల్లా పాల్గొన్నారు.

ప్రభుత్వం మామిడి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



విశాలాంధ్ర-రాయచోటి: మామిడి కాయల కోనుగోలు కేంద్రాలు అన్నమయ్య జిల్లాలోని అన్ని మార్కెట్ యార్డుల్లో ప్రభుత్వం ఏర్పాటు చేయాలని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి శనివారం ఒక పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. అలాగే మామిడి కాయల మండీల సిండికేట్ విచ్చిన్నానికి ప్రభుత్వ యంత్రాంగం వేలంపాట ద్వారా మామిడి అమ్మకాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఆదే విధంగా మామిడి తోటలు విస్తారంగా ఉన్న,పంట అధికంగా దిగుబడి ఉన్న అన్నమయ్య జిల్లాలో మామిడి కాయల జ్యూస్ ఫ్యాక్టరీలు ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మామిడి కాయలు నిల్వ చేయడానికి కోల్డ్ స్టోరేజ్ లు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, మామిడి తోటలు రైతులు కొట్టి వేయకుండా ఉండేటందుకు, పర్యావరణ పరిరక్షణ కోసం, ప్రభుత్వ నిర్మాణాత్మక చర్యలతో రైతులను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాయలసీమలో పుష్కలంగా నీటివనరులు ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ పామ్ తోటల పెంపకాల దిశగా రైతులకు ప్రోత్సాహకాలు ఇచ్చి, వాతావరణ సమతుల్యత దెబ్బతినకుండా, రైతులకు ఆదాయ వనరులు పెంచే విధంగా ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు భాద్యత తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

భక్తులను అలరిస్తున్న గండి క్షేత్రం

విశాలాంధ్ర- పులివెందుల: ఓకవైపు ప్రకృతి రమణీయత మరొకవైపు ప్రకృతి వారసత్వ సంపదను వనికి వుచ్చుకున్న పర్వత శ్రేణులు, ఈ రెండింటి మధ్య గల గల పారే పాపాగ్ని నది. ఇలా ప్రాచీన కాలం నుంచి చారిత్రక సజీవ సాక్షాలతో గండి క్షేత్రం భక్తులను అలరిస్తోంది. కడవ జిల్లా పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలం మారెళ్ళ మడక పంచాయతీ పరిధిలో గండి క్షేత్రం వెలసి ఉంది. ఇక్కడ వెలసిన వీరాంజనేయ స్వామి తరతరాలుగా భక్తుల నీరాజనాలు అందుకుంటున్నారు. ఏటా శ్రావణ మాసాలలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించను అనవాయితీ ఈ ఉత్సవాలకు స్థానికం గానే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి లక్షలాది నుంది భక్తులు చొప్పున విచ్చేసి మొక్కులు తీర్చుకుంటారు.

అల్ట్రాటెక్ వద్ద ఆగని నిరసనలు

కార్మికులకు సమీప గ్రామాల ప్రజల మద్దతు -ఆందోళన ఉధృతం చేయాలని నిర్ణయం
న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామంటున్న కార్మికులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక అల్ట్రాటెక్ సిమెంటు పరిశ్రమ (ఐసీఎల్) లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు పలువురు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత మూడు రోజులుగా నిరసనలు కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. కార్మికులు పరిశ్రమ ప్రధాన ద్వారం వద్ద టెంట్లు ఏర్పాటు చేసుకొని నిరసనకు దిగగా వీరికి సమీప గ్రామాల ప్రజలు మద్దతుగా నిలిచారు. నేడు ఆదివారం కూడా నిరసన కొనసాగిస్తామని యాజమాన్యం స్పందించని పక్షంలో సోమవారం నుండి నిరసన కార్యక్రమాలు ఉధృతం చేయాలని కార్మిక సంఘాలు నిర్ణయించాయి. ఈ మేరకు కార్మికులు, సమీప గ్రామాల ప్రజలు కార్మిక నేతలు నిర్ణయించారు. పరిశ్రమలో ఉద్యోగులు, కార్మికుల సంఖ్య ప్రతి ఏటా గణనీయంగా తగ్గిస్తున్న యాజమాన్యం కొత్తవారికి అవకాశం కల్పించడం లేదని కార్మిక నేతలు మండిపడుతున్నారు. యాజమాన్యం లాభాలు ఆర్జించడమే ధ్యేయంగా నిర్ణయించి కార్మిక సమస్యలను పరిష్కరించడం లేదని ఆరోపించారు. చట్టాల గురించి మాట్లాడితే అలాంటి వారిని పరిశ్రమలోనికి కూడా రానీయకుండా తమ పలుకుబడిని వినియోగించి చర్యలు తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా ఈ నేపథ్యంలో మండల పరిధిలోని చిలమకూరు అల్ట్రాటెక్ సిమెంటు పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు సైతం నిరసన బాట పట్టేందుకు సిద్ధపడుతున్నారు. ఇదిలా ఉండగా ఇక్కడి సిమెంటు రంగ కార్మికులు అనుభవిస్తున్న కష్టాలు అన్నీఇన్నీ కావు. పరిశ్రమల్లో తమ ఉత్పత్తిని అంచలంచెలుగా పెంచుకుంటున్న యాజమాన్యాలు అందుకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచకపోవడం పట్ల ఈ ప్రాంత నిరుద్యోగ యువత మండిపడుతున్నారు. ఈ ప్రాంతం వారిని కాకుండా బయటి జిల్లాల నుంచి కార్మికులను తీసుకునే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. ఉపాధి అవకాశాలు లేక ఇక్కడి యువత ఇతర రాష్ట్రాలకు తరలివెళుతున్న వారు అధికమయ్యారు. ఇలాంటి నేపథ్యంలో ఎర్రగుంట్ల మండల ప్రజల్లో చైతన్యం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పరిశ్రమల కోసం భూములు ఇచ్చి ఉపాధి కోల్పోవడమే కాకుండా వాటి ద్వారా వ్యాధులను భరిస్తూ వస్తున్న ఈ ప్రాంత ప్రజలు యాజమాన్యాల తీరుపై ఆక్రోశిస్తున్నారు. యువతకు ఉపాధి ఇవ్వకుండా అంతా మా ఇష్టం అంటున్న యాజమాన్యాల మొండి వైఖరిపై తిరుగుబాటు తారాస్థాయికి చేరే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

ఘనంగా బక్రీద్ వేడుకలు

విశాలాంధ్ర -బ్రహ్మంగారిమఠం : బక్రీద్ పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని సోమిరెడ్డి పల్లె, రేకలకుంట, పలుగురాళ్లపల్లె, రాజుపేట గ్రామాలలో ముస్లిం సోదరులు ఈద్గా దగ్గరికి వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం జీవితంలో ఒక్కసారైనా హజ్ యాత్ర చేయాలని నియమం ఉంది. అది కూడా కష్టపడి సంపాదించిన సొమ్ముతో ఎలాంటి స్వార్థపూరిత ఆలోచన లేకుండా రాగ ద్వేషాలను వదిలేసి మానవతను వ్యాప్తి చేయాలనేదే బక్రీద్ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ పవిత్రమైన త్యాగం రోజున విభేదాలు తొలగి ఐక్యత వెల్లివిరియాలి. స్నేహం ప్రేమ వర్ధిల్లాలి. పవిత్ర సంకల్పంతో ఈద్గా దగ్గరికి వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, మత గురువులు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా రెడ్డి ప్రసాద్

విశాలాంధ్ర-చెన్నూరు : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా తమను ఎంపిక చేసినట్లు చెన్నూరుకు చెందిన రెడ్డి ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షులు నుండి ఉత్తర్వులు అందినట్లు ఆయన తెలిపారు. బిజెపి అగ్రనాయకత్వం తన మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. దేశాభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిరూపించారన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా నాయకులకు మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అంబేద్కర్ గురుకుల పాఠశాల పనులు వేగవంతం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : కేంద్ర పరిధిలోనే తోట్లపల్లె పరిధిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను జూన్ చివరి నాటికి ప్రారంభం కావాలని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు అధికారులు పనులను వేగవంతంగా చేస్తున్నారు. అందులో భాగంగానే అధికారులు పెండింగ్ ఉన్న పనులను పరిశీలన చేసి జరుగుతున్న పనులను వేగవంతంగా చేయాలని వారికి ఆదేశాలు ఇచ్చారు. గతంలో పెండింగ్ ఉన్న పనులను కరెంటు మైదానంలో మట్టి ఏర్పాట్లు కరెంటు సౌకర్యాలను ఏర్పాటు చేసి అంబేద్కర్ మహా గురుకుల పాఠశాలను తిరిగి విద్యార్థులకు విద్యాబోధనలు జరగాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రులు నారా లోకేష్ చొరవతో వేగవంతంగా చేయడం జరుగుతుంది. జూన్ చివరి నాటికి పాఠశాలను పునఃప్రారంభం కావాలని శాసనసభ్యులు అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో విద్యుత్ శాఖ ఏడీలు శ్రీకాంత్ కులాయప్ప పంచాయితీరాజ్ శాఖ డిఈ మధుసూదన్ రావు స్థానిక తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరరావు, సుదీర్, తెలుగుదేశం పార్టీ నాయకులు పూజ శివ ఎమ్మెల్యే పిఏ ఆది జరుగుతున్న పనులను పరిశీలన చేపట్టారు. వీరి వెంట సుధాకర్, నాగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక రాణివనం ప్రాంతంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల ప్రాంగణంలో నేటి ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రొద్దుటూరుకు చెందిన అభిలాష్ నేత్ర వైద్యశాల నిర్వాహకులు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు శిబిరంలో ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డా.అభిలాష్ పాల్గొని కంటి పరీక్షలు చేయడం జరుగుతుందని వారు వివరించారు. అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయడం జరుగుతుందని మందులు, అద్దాలు కూడా ఉచితంగానే ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వేంపల్లి శ్రీ చైతన్య విద్యార్థులకు వరించిన ప్రతిభా అవార్డు





విశాలాంధ్ర-వేంపల్లి: 2024-2025 విద్యా సంవత్సరానికిప్రభుత్వం ప్రకటించే ప్రతిభా అవార్డుకు వేంపల్లి శ్రీ చైతన్య విద్యార్థులు సాయినాథ్, గురుభావన ఎంపికైనట్లు ప్రభుత్వం ప్రకటించింది. పదవతరగతి పరీక్షా ఫలితాల్లో సాయినాథ్-597 మార్కులు, గురుభావన-595 మార్కులు సాధించారు. వీరు ఇద్దరు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నగదు బహుమతి, ప్రశంసా పత్రం ట్యాబ్ అందుకోనున్నారు. ప్రతి సంవత్సరం వేంపల్లి శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభా అవార్డుకు ఎంపికవుతున్నారు. తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభా అవార్డుకు ఎంపిక కావడం పట్ల కరస్పాండెంట్ చక్రపాణి రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్స్ చేతన్ రెడ్డి, .చైతన్య రెడ్డిలు విద్యార్థులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

విశాలాంధ్ర-వేంపల్లి: త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా శనివారం వేంపల్లెలోని మదీనా పురం, బిస్మిల్లా మసీదు, ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు అందరూ కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రత్యేక ప్రార్థనలకు ముందు బక్రీద్ పండుగ విశిష్టతను మత గురువులు ముస్లిం సోదరులకు తెలియజేశారు. దైవభక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందని మత గురువులు వ్యాఖ్యానించారు. అలాగే సమాజం కోసం త్యాగం చేయాలనే సందేశం బక్రీద్ పండుగ ఇస్తుందని చెప్పారు. వేంపల్లె మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న ఈద్గాల వద్దకు ముస్లిం సోదరులు అంతా కొత్త బట్టలను ధరించి వెళ్లారు. దీంతో ఈద్గా మైదానం ముస్లిం సోదరులతో కిటకిటలాడింది. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లింలు ప్రార్థనలు చేసే సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సిఐ నర్సింహులు, ఎస్ఐ రంగారావు ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండగ అందరి ఇళ్లలో సంతోషాలు నింపాలని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డిలు చెప్పారు. బక్రీద్ ప్రత్యక ప్రార్థనల్లో ముస్లిం సోదరులు పాల్గొన్నారు

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని శిల్పారామంలో శనివారం ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. బక్రీద్ పర్వదినం పురస్కరించుకుని పరిపాలనాధికారి విశ్వనాథ్‌రెడ్డి పర్యవేక్షణలో లక్ష్మీనరసింహస్వామి చెన్నూరు దమ్ బిర్యానీ వారి సహకారంతోయువ రాజా డాన్సింగ్ స్కూల్ చిన్నారుల ఆధ్వర్యంలో శాస్త్రీయ, జానపద, సినీ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాగణపతి మనసా సరామి ,గాజులు తెచ్చియరో మామయ్య గాజులు తెచ్చియరో నమో నమః నమశ్శివాయ, కళ్ళజోడు కాలేజీ పాప చూడు, జై బాలయ్య జై జై బాలయ్య, వన్నెలాడి టిక్కులాడి తిప్పుకోకే, జామ చెట్టు కాస్తాయి జామకాయలు వంటి పాటలకు చిన్నారుల నృత్య ప్రదర్శనలు ప్రేక్షలను రంజింప జేశాయి.

ఎస్జీటి ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సెలింగ్ కావాలి

విశాలాంధ్ర-పులివెందుల: పాధ్యాయులకు వెబ్ కౌన్సిలింగ్ వద్దు మాన్యువల్ కౌన్సిలింగ్ కావాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు స్థానిక పులివెందుల మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అధికారులు నిర్వహించతలసిన వెబ్ కౌన్సిలింగ్ హెల్ప్ లైన్ సెంటర్ దగ్గర పులివెందుల ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక పులివెందుల శనివారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ వెబ్ కౌన్సిలింగ్ లో ఉపాధ్యాయులు ఎక్కువ ఆప్షన్లు నమోదు చేసుకోవాల్సి వస్తుందని. ఇందులో నష్టపోయేటువంటి అవకాశం ఉందన్నారు. కావున కచ్చితంగా ముందురు ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలకు మాట ఇచ్చిన విధంగా మాన్యువల్ కౌన్సిలింగ్ చేపట్టాలంటూవిద్యాశాఖ అధికారులకు వినతి పత్రం అందజేశామన్నారు. ఇందుకు ప్రభుత్వం స్పందించకపోతే ఆదివారం ఉదయం డీఈఓ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం ఉంటుందన్నారు. పులివెందుల రీజియన్ నుండి పెద్ద ఎత్తున ఉపాధ్యాయ మిత్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా పులివెందుల డివిజన్ లోని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్టీయు, యస్ట్రు, పిఆర్టియు, హెచ్ అసోసియేషన్, హిందూ ఉపాధ్యా సంఘం ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా భక్తి ప్రజలతో బక్రీద్ వేడుకలు

త్యాగాలకు ప్రతీక బక్రీద్

విశాలాంధ్ర -సుండుపల్లి : త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండగ అని ఈద్గాల వద్ద ప్రార్థనలో మసీదు పెద్దలు ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా బక్రీద్ వేడుకలను జరుపుకున్నారు. మండల వ్యాప్తంగా ముస్లిం సోదరు లు బక్రీద్ పండుగవేడుకలను శని వారం ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం సోదరులు ఉదయాన్నే తమ గ్రామాల సమీపంలోని ఈద్గాల వద్దకు వెళ్లి మసీదు మత పెద్దలు ఇచ్చే సారాంశాన్ని విని దానం సాయం త్యాగం వంటి సుగుణాలు కలిగిన బక్రీద్ పండుగను ప్రజల్లో ఘనంగా జరుపుకోవాలని తమకు ఉన్నదాంట్లో పేదలకు సహాయ సహకారాలు అందించాలన్నారు. బక్రీద్ పండగ అంటేనే దాన గుణాలకు సంబంధం చిందని పండుగ రోజు దానధర్మాలు చేస్తే ఆ అల్లా క్షమిస్తాడని తెలియజేశారు. సమాజ హితం కోసం మహమ్మద్ ప్రవక్త హజరత్ ఇబ్రహీం త్యాగానికి ప్రత్యేకగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని బోధించాడన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న ముస్లిం మైనార్టీ సోదరులు తమ ఈద్గాల్లో ప్రార్థనలు చేసిన అనంతరం ఒకరికి ఒకరు ఆలింగణం చేసుకొని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కరువు పీడిత ప్రాంతంలో డీసీసీబి చైర్మన్ ద్వారా రైతుల ఆశలు చిగురించేనా..!

విశాలాంధ్ర- అట్లూరు:ప్రజాభిష్టం మేరకు ఏర్పడిన కూటమి ప్రభుత్వం బీడు బారిన కరువు ప్రాంతం లో వ్యవసాయానికి అనుగుణంగా డీసీసీ బ్యాంక్ ద్వారా సహకారం అందాలని వ్యవసాయదారులు రైతులు కళ్ళల్లో ఒత్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్నారు. నిత్యం కరువు కాటకాలతో వెళుతున్న రాయలసీమ ప్రాంతం ప్రత్యేకించి ఉమ్మడి కడప జిల్లా ఓ ప్రత్యేకతను సంతరించుకున్నది. తీవ్రమైన కరువు విలయ తాండవం చేస్తున్న ఈ ఉమ్మడి జిల్లాలలో భూగర్భ జలాలు ఇంకిపోయి రైతులు పంటలు పండించుకుని వ్యవసాయం చేసుకునే స్థితి దూరమైంది. వివిధ ప్రాజెక్టుల నుండి సాగునీరు పారుదల అంత మాత్రమే. రైతులు తన పొలాలు నందు బోర్లు వేయించుకుని పంటలు పండించుకోవాలంటే ఆర్థికం తో కూడిన పని. సాగు చేయాలంటేనే పెరిగిన ధరలకు అనుగుణంగా ఎరువుల ధరల పెరిగుదలతో రైతు పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. వడ్డీ వ్యాపారస్తుల చుట్టూ రైతు తిరగాల్సినటువంటి పరిస్థితి. ఈ దశలో సౌమ్యుడు. రైతు బాంధవుడుగా మెలుగుతూ ప్రజలకు అనేక సేవలు అందిస్తున్న మంచూరు సూర్యనారాయణ రెడ్డిని కూటమి ప్రభుత్వం లో డీసీసీబ్యాంక్ చైర్మన్ గా నియమితులు కావడంతో రైతులు ఇకనైనా వడ్డీలు తెచ్చుకునే అవసరం లేకుండా ప్రభుత్వ రుణాలు పొందుతూ వ్యవసాయ పంటలు సాగు చేసుకుంటాము అని ఆశలతో ఎదురుచూస్తున్నారు.

విశేషంగా అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకం

విశాలాంధ్ర-వాల్మీకిపురం : పట్టణంలోని కోనేటివీధిలో వెలసిన శ్రీ శబరిమల అయ్యప్పస్వామి వారి ఆలయంలో శనివారం స్వామి వారికి విశేషంగా పంచామృతాభిషేకం నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమై నిత్య పూజలు యధావిధిగా జరిగాయి. అనంతరం స్వామివారికి పంచామృతాభిషేకం, విభూధితో అభిషేకం, పడి పూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనం తరం స్వామివారికి విశేషంగా పుష్పాలంకరణ నిర్వహించారు. తదుపరి భక్తులకు అన్నప్రసాదాల వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉభయదారులు పంచాయతీ ఈవో రవీంద్ర నాథ్, గురుస్వాములు టమోటా రామచంద్ర స్వామి, శేఖర స్వామి, నారాయణరెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరైన ప్రతి ఒక్కరికి మార్కెట్ యార్డ్ చైర్మన్ కృతజ్ఞతలు

విశాలాంధ్ర - మైదుకూరు : ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కి మైదుకూరు నియోజకవర్గ టీడీపీ జనసేన, బీజేపీ నాయకులకు,అభిమానులు ,స్నేహితులకు నా ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరై ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ ,డైరెక్టర్ ల అందరి తరపున పేరుపేరునా నా ప్రత్యేక కృతజ్ఞతలు మైదుకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపీ రవీంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్ జిటి ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సెలింగ్ జరపాలి : ఐక్యవేదిక డిమాండ్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముందు చెప్పిన విధంగానే ఎస్ జిటి ఉపాధ్యాయులకు వెబ్ కౌన్సెలింగ్ లేకుండా మాన్యువల్ కౌన్సెలింగ్ జరపాలని అన్నమయ్య జిల్లా పిఆర్ టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి శీపాల ఉమామహేశ్వర్ ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశామన్నారు.శనివారం పుల్లంపేట వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల ఐక్య వేదిక సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణం వెబ్ కౌన్సెలింగ్ లేకుండా మాన్యువల్ కౌన్సెలింగ్ జరపాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ద్వారా ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎస్టీయు మండల అధ్యక్షులు సర్దార్ హుసేన్,పిఆర్ టియు అధ్యక్షులు కె సుబ్బారావు,ప్రధాన కార్యదర్శి సిద్దయ్య, జిల్లా కార్యదర్శి హరినాథ్,యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి రమణ, జిల్లా కార్యదర్శి రమణమూర్తి, శ్రీనివాసులు, శివరాం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు మ్యాన్యువల్ కౌన్సిలింగ్‌లోనే బదిలీలు చేపట్టాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : అధిక సంఖ్యలో ఉన్న ఎస్జీటీ ఉపాధ్యాయులకు మ్యాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారానే బదిలీలు చేపడతామని ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు యు.సుబ్రమణ్యం,కె.చెన్నయ్య, బి.రాంభూల్ రెడ్డి,కె.రామక్రిష్ణారెడ్డి డిమాండ్ చేశారు. పోరుమామిళ్ల రీజియన్ యందలి ఉపాధ్యాయసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పోరుమామిళ్లలోని ఎంఇవో ఆఫీసు దగ్గర నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయసంఘాలతో ప్రభుత్వం జరిపిన చర్చల్లో విద్యాశాఖ కార్యదర్శి,కమీషనర్ ఎస్జీటీలకు మ్యాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారానే బదిలీలు చేపడతామని స్పష్టమైన హామీ ఇచ్చి,ఇపుడు ఇచ్చిన హామీని తుంగలో తొక్కి వెబ్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు చేపట్టడానికి చర్యలు చేపట్టడం అన్యాయమన్నారు. బదిలీకి ధరఖాస్తు చేసుకున్న ఒక ఎస్జీటి ఉపాధ్యాయుడు వేల సంఖ్యలో వెబ్ ఆప్షన్లు పెట్టుకోలేక,అనుకున్న స్థానాలు పొందలేక అష్టకష్టాలు పడుతున్న పరిస్థితులలో మ్యాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అలా కాక బలవంతంగా వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించాలని చూస్తే,వెబ్ కౌన్సిలింగ్ ను బహిష్కరిస్తామన్నారు. ఏమాత్రం ఆర్థిక సంబంధం లేని బదిలీల విషయంలోనే ఇలా మోసం చేస్తే,ఇక మిగిలిన అంశాలలో ప్రభుత్వ వైఖరి ఏవిధంగా ఉంటుందో దీనిని బట్టే అర్థమవుతుందన్నారు. ఉపాధ్యాయులందరూ వెబ్ ఆప్షన్లు ఇవ్వకుండా నిరసనను తెలియజేయాలన్నారు. ఇచ్చిన మాటను తప్పి బలవంతపు బదిలీలు చేపడితే ఉపాధ్యాయసంఘాల సత్తా ఏమిటో చూపిస్తామన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం తమ నిర్ణయాన్ని పునఃసమీక్షించుకుని మ్యాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు చేపట్టాలన్నారు. ఉపాధ్యాయులందరూ ఆదివారం జరిగే డిఇవో ఆఫీసు ముట్టడి కార్యక్రమంలో భారీ ఎత్తున పాల్గొనాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు వి.వి. క్రిష్ణారెడ్డి, చంద్రహాసరెడ్డి, బాలరాజు, శ్రీనివాసులు, సత్తార్, ఈశ్వర రావు, జాషువా, గురయ్య, బాలచంద్ర, రమణ, పుల్లయ్య, వెంకటరెడ్డి, జయరామిరెడ్డి, ప్రదీప్, సిద్దారెడ్డి, భాష, చెన్నక్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మహమ్మద్ ప్రవక్త ఇబ్రహీం త్యాగానికి ప్రతీక బక్రీద్

పేద,సాదలకు సహాయపడ్డమే బక్రీద్ సారాంశం

జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్ షా సాదిక్ భాషా ఖాద్రి



విశాలాంధ్ర - జమ్మలమడుగు :మహమ్మద్ ప్రవక్త ఇబ్రహీం ఖలీలుల్లా త్యాగ నిరతికి చిహ్నంగా ప్రపంచంలోని ముస్లింలంతా నేటి వరకు ఎంతో భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ నిర్వహించు కుంటున్నారనీ జామియ మసీద్ పీఠాధిపతి సయ్యద్ షా సాధిక్ పాష ఖాద్రి పేర్కొన్నారు.శనివారం ఉదయం పట్టణంలోని పెన్నా నది ఒడ్డున గల షాహి ఈద్గా మైదానంలో జమ్మలమడుగు పట్టణంలోని, చుట్టుపక్కల ప్రాంతాల్లోని ముస్లిం సోదరులు చిన్నారులు వేలాదిగా పాల్గొని పవిత్రబక్రీదు నమాజు పండుగఆచరించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి బక్రీద్ పండుగ విశిష్టత పై వివరించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి ప్రసంగిస్తూ ప్రవక్త ఇబ్రహీం ఖలీలుల్లా తన కుమారుడైన ఇస్మాయిల్ జబీవుల్లను అల్లాహ్ కోసం జబా చేస్తున్నప్పుడు స్వర్గ లోకం నుంచి పొట్టేలును పంపి ఇస్మాయిల్ జబీబుల్లా మరణించ కుండా అల్లాహ్ కాపాడారనీ, పలుమార్లు ఇదే విధంగా ప్రవక్త తన కుమారుని జబా చేసే సమయంలో ఒక పొట్టేలు చనిపోతుందని, ఇస్మాయిల్ జబీవుల్లాకు ఏమి కాకుండా అల్లాహ్ కాపాడారన్నారు. నాటి నుంచి నేటి వరకు ప్రవక్త తన కుమారుడిని సైతం పవిత్ర అల్లాహ్ కోసం త్యాగం చేసే మార్గాన్ని నేటి వరకు ప్రపంచంలోని ముస్లిం మానవాళి పాటిస్తున్నారని తెలిపారు. ఈ విధంగా శక్తి కలిగిన ముస్లింలందరూ కుర్బానీ ఇస్తున్నారని, ఈ కుర్బానీ మాంసాన్ని బంధువులకు, పేద, సాధలకు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉండే సామాన్య ప్రజలకు అందజేస్తే ప్రతి ఒక్కరూ బక్రీద్ పండుగ సంతోషంగా జరుపుకునేందుకు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి కుటుంబీకులు ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నమాజ్ అనంతరం ముస్లిం సోదరుకు అందరూ ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు.

ఏడాది పాలనలో ప్రజల జీవితాలు ఎటు వైపు

కాంగ్రెస్ ఇంచార్జి సింగం శివ మోహన్ రెడ్డి సూటి ప్రశ్న

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ఒకరు ప్రజా తీర్పు అంటారు ఇంకొకరు వెన్నుపోటు అంటారు రెండు పార్టీలు ఒకరి పై ఒకరు మాటల యుద్ధం చేస్తూప్రజల బాధలు మాత్రం ఎవరికీ కనిపించడం లేదు అని జమ్మలమడుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సింగం శివ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉద్యోగం కోసం తల్లడిల్లుతున్న యువతకు కూటమి ప్రభుత్వం భరోసా కల్పించలేదన్నారు.భద్రత కోసం వెయ్యి జారులా చూస్తున్న మహిళలు, చిన్నారుల అని అన్నారు.తలదించుకున్న రైతులు ధరలు లేక, మద్దతు లేక రైతుల పరిస్థితి మరీ దయనీయంగా ఉందని విమర్శించారు. పేద మధ్య తరగతి ప్రజలకు వైద్యం ఖరీదుగా మారింది అని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం కాలంలోనే విద్య మరింత ఖర్చు అయింది అని తెలిపారు.అభివృద్ధి పేర్లలో మాత్రమే గాలిలో ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని ప్రభుత్వాన్ని దుయ్యపట్టారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఏమయ్యాయి అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగాల హామీ లేదు, పాఠశాలకు వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15,000 రూపాయలు లేదు,ప్రతి రైతుకు ఏటా 20,000 రూపాయల ఆర్థిక సాయం లేదు,ప్రతి ఇంటికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు లేదు,రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళకు 1500 రూపాయలు లేదు,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం లేదు అని కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. కూటమి సర్కార్ ఏదైనా ఒక హామీ అయినా నెరవేరిందా అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి అంటే ఒక్క కాంగ్రెస్ పాలన గుర్తుకు వస్తుంది అని ఆయన అన్నారు.రాజీవ్ గాంధీ పాలనలో యువతకు టెక్నాలజీ తలుపులు తెరిచారు,రైతుకు అండగా నిలిచిన నేత అని కొనియాడారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో ఆరోగ్యశ్రీ, ఉచిత విద్య, రైతు రుణ మాఫీ చేసిన మహోన్నత నేత అని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీతోనే నిజమైన పాలన. అది ప్రజల పాలన. అది కాంగ్రెస్ పాలన అని తెలిపారు.మాటలు చెప్పే నాయకత్వం కాదు,పని చేసి చూపే నాయకత్వం కావాలి అని అన్నారు. మన భవిష్యత్తు మన పిల్లల భద్రత కోసం మార్పు అవసరం అని తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌ను తిరిగి నిలబెట్టాలంటే కాంగ్రెస్ పార్టీనే తిరిగి అధికారంలోకి తేవాలి అని చెప్పారు. ఓటుతో మార్పు తీసుకురావాలి, భవిష్యత్తు కోసం పోరాటం చేయాలి అని అన్నారు.అభివృద్ధి,న్యాయం,భరోసా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని సింగం శివ మోహన్ రెడ్డి అన్నారు.

విద్యార్థులకు చదువుతోపాటు నైపుణ్యం తప్పనిసరి

ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆకేపాటి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి

విశాలాంధ్ర -రాజంపేట: నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుతో పాటు అన్ని రంగాలలో నైపుణ్యం తప్పనిసరిగా కలిగి ఉండాలని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి రెడ్డి, రాజంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పోలా శ్రీనివాసులు రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని నూనె వారి పల్లెలో ఉన్నటువంటి కాశీ స్కూల్ ఆఫ్ లైఫ్ స్కిల్స్ 6 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి నైపుణ్య ఆధారిత విద్యా సంస్థలు మన జిల్లాలో ఉండటం గర్వకారణం అన్నారు. కాశీ గారి స్కూల్ ఆఫ్ లైఫ్ స్కిల్స్ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచే విధంగా శిక్షణ ఇస్తుండటం అభినందనీయం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు మరియు ఇతర ప్రైవేట్ పాఠశాలలకూ ఇది ఆదర్శంగా నిలవాలన్నారు. అనంతరం హస్తలేఖన శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీష్, గణిత, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం ప్రాథమికాలను, కళల మరియు క్రాఫ్ట్ శిక్షణ, కంప్యూటర్ ప్రాథమికాలు, అబాకస్, ధ్యానం, తెలుగు - హిందీ - ఇంగ్లీష్ భాషల ప్రాథమిక కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులకు ధృవ పత్రాలను అందజేశారు. అనంతరం నిర్వాహకులు డాక్టర్ కాశీ గారి ప్రసాద్, కాశీ గారి కళ్యాణి మాట్లాడుతూ విద్య అనేది పాఠ్య పుస్తకాలకే పరిమితం కాదు. జీవిత నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం కూడా విద్యార్థుల్లో అభివృద్ధి చెందాలి. మా స్కూల్ ఈ దిశగా ముందుకు సాగుతూ, పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుతోంది అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలలో శ్రద్ధను, నైపుణ్యాలను అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి ఏదో ఒక రంగంలో ప్రతిభ చూపగలడని ఆయన అన్నారు. కాసిగారి విద్యా మరియు సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో "లైఫ్ స్కిల్స్ ఎక్స్‌పో 2025"ను కూడా ప్రకటించడంతో విద్యార్థులలో ఉత్సాహం నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే సంస్థ నిర్వాహకులు ముఖ్య అతిథులకు శాలువాతో సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య యూనివర్సిటీ వైస్ చైర్మన్ ఎల్లారెడ్డి, డైరెక్టర్ కాశీ గారి సంతోష్, జయంతి లక్ష్మణ్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలల్లో తపస్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-పులివెందుల: ఇంటర్ ఫలితాలల్లో స్థానిక తపస్య జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. శనివారం విడులైన ఇంటర్ ఫలితాల్లో ఇంటర్ ఇంప్రూవ్‌మెంటులో టౌన్ ఫస్ట్ సాధించి జయకేతనం ఎగురవేశారు. విద్యార్థుల ప్రతిభ పట్ల కరస్పాండెంట్ చంద్రప్రసాద్‌రెడ్డి, ప్రిన్సిపల్ రశిశంకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సుదర్శన్‌రెడ్డిలు హర్షం వ్యక్తంచేశారు.

రెడ్డి రాహిత్యకు చమర్తి జగన్మోహన్ రాజు అభినందనలు

విశాలాంధ్ర -రాజంపేట: పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 596/600 మార్కులు సాధించిన రాజు స్కూల్ విద్యార్థి ఇండ్లూరి రెడ్డి రాహిత్యను కరస్పాండెంట్ చమర్తి జగన్మోహన్ రాజు అభినందించారు. స్థానిక రాజు హై స్కూల్లో శనివారం ప్రిన్సిపల్ వి. మోహన్ రెడ్డితో కలిసి రెడ్డి రాహిత్యకు ప్రశంసా పత్రం షీల్డ్ ను జగన్మోహన్రాజు అందజేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు విద్యపై మక్కువతో విద్యను అభ్యసించాలని కోరారు. తమ రాజంపేట పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులకు ప్రతి అవార్డులు దక్కడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. క్రమశిక్షణ కలిగిన విద్యను అందించడం తమ కళాశాలల ప్రత్యేకతని తెలియజేశారు.

విందు భోజనానికి హాజరైన మంత్రి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా రాయచోటి పట్టణంలోని ఎన్జీవో కాలనీలో నివాసం ఉంటున్న లైన్స్ క్లబ్ మహమ్మద్ ఆహ్వానం మేరకు ఆయన ఇంటిలో విందు భోజనానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు లైన్స్ క్లబ్ మహమ్మద్ పూల బొకేలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం లైన్స్ క్లబ్ మహమ్మద్ ఎన్జీవో కాలనీలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రివారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సహకార మార్కెటింగ్ సొసైటీ నిర్వహణ

యర్రగుండ్ల జయప్రకాష్ కే సాధ్యం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: రాష్ట్ర, అంతర్ రాష్ట్ర వ్యాప్తంగా మార్కెటింగ్ సొసైటీ లో అపారమైన అనుభవం కలిగి ఉన్న యర్రగుండ్ల జయ ప్రకాష్ కే ఉమ్మడి కడప జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ నిర్వ హణ సాధ్యం అని ప్రభుత్వం గుర్తించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జయప్రకాష్ ను ఛైర్మెన్ గా ఎంపిక చేశారు. అన్ని రకాల రైతులకు గిట్టుబాటు ధర కల్పన కోసం కృషి చేయనున్నారు. ముఖ్యమంత్రి అప్పజెప్పిన పదవికి న్యాయం చేయనున్నారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూ ప్రజలతో, రైతులతో మమేకమైన ముందుకు పోనున్నారు. యర్రగుండ్ల జయప్రకాష్ ను ఛైర్మెన్ గా నియమించడంతో రైతులకు మహర్దశ వచ్చింది. అందరిలో సంతోషం వెల్లివిరిస్తుంది. ప్రమాణ స్వీకారానికి వచ్చిన జన ప్రభంజనమే నిదర్శనం. పార్టీ పట్ల అంకితభావం గల జయప్రకాష్ కు ముఖ్యమంత్రి ప్రత్యేక రాజకీయ ప్రాధాన్యత కల్పించారు. సమర్థులైన నాయకుడిగా జయప్రకాష్ కు మంచి గుర్తింపు వచ్చింది. వివాద రహితునిగా సమర్థుడైన నాయకుడు గా పనిచేశారని స్థానికులు ప్రశంసిస్తున్నారు.

డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డిని, డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్‌ను

అభినందించిన చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: కడప టౌన్ మాధవి కన్వెన్షన్ కళ్యాణ మండపం నందు శనివారం నూతన డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, మరియు డీసీఎంఎస్ చైర్మన్ గా జయప్రకాశ్ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరై దుశ్యాలువ కప్పి, పుష్పగుచ్చం ఇచ్చి ఇరువురిని సన్మానించిన రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు. అనంతరం చమర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలోనే 70 శాతం సంక్షేమ పథకాలను అమలు చెయ్యడం జరిగిందని, అంతే కాకుండా తెలుగుదేశం పార్టీలో కష్టపడే ప్రతి పసుపు సైనికునికి కులమతాల కతీతంగా కడప జిల్లాలో వారికి పదవులు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో ఈద్గా మైదానంలో నమాజ్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం శెట్టిగుంట గ్రామంలోని ఈద్గా మైదానంలో శనివారం ఉదయం బక్రీద్ పండుగ ను పురస్కరించుకుని భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు ఘన నీయంగా పాల్గొని నమాజ్ చేసి భక్తిని చాటుకున్నారని ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర అధికార ప్రతినిధి ఖలీల్ సయ్యద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖుర్బానీ మాంసం ముస్లిం ముస్లింమేతర సోదరులకు ప్రేమాభిమా నాలతో ఈద్ ముబారక్ తెలిపామన్నారు.

ఖనిజ సంపద కోసమే ఆపరేషన్ కాఘార్

మావోయిస్టుల మృతదేహాలను బంధువులకు అప్పగించాలి
అంబానీ ఆదాన్ని జిందాల్ కంపెనీల కోసం మారణ హెూమం
ఆపరేషన్ కాఘార్ వెంటనే ఆపాలి
మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి
రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు

విశాలాంధ్ర-మదనపల్లె: ఆపరేషన్ కాఘార్ ను వెంటనే ఆపాలని సిపిఐ మదనపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో స్థాని ఎస్టియు కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఈసీకే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.టి.ఎం శివ ప్రసాద్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమల సుదర్శన్, సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు చందు, శాంతి సంఘీభావం రాష్ట్ర ప్రచార కార్యదర్శి జివి శివకుమార్, ఏపీసీఎల్సి నాయకులు నాగేశ్వరరావు, ఐలు నాయకులు న్యాయవాది సోమశేఖర్ అన్నారు. స్థానిక ఎన్జీవో హెూమ్ నందు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం శత్రు దేశాలతో నరహంతకులైన ఉగ్రవాదంతో చర్చలు జరుపుతుందని, ఈ దేశంలో మౌలిక సమస్యలు పరిష్కారం చేయాలని పేదరిక నిర్మూలన దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతున్న మావోయిస్టు పైన ఆపరేషన్ మఘార్ ప్రారంభించడం సరైనది కాదని, శాంతి చర్చలు జరపాలని ప్రభుత్వానికి మావోయిస్టులు ఇప్పటికే నాలుగు లేఖలు రాసిన, కేంద్ర ప్రభుత్వం చర్చలకు నిరాకరిస్తుందన్నారు. కాల్పుల్లో చనిపోయిన మావోయిస్టుల శవాలను కూడా తన బంధువులకి ఇవ్వకుండా అతి కిరాతనంగా వ్యవహరిస్తుందని, కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 25 పైన దాడి చేస్తుందని వ్యక్తి స్వేచ్ఛను హరిస్తుందన్నారు. ప్రభుత్వం విప్లవకారులని చంపగలరేమో కానీ విప్లవాన్ని చంపలేరాన్నారు. శాంతి చర్చలతోనే సమస్యను పరిష్కారం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 12వ తేదీ మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆపరేషన్ జఘార్ ను ఆపాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప నియోజకవర్గం మురళి, విసికే పార్టీ, మాల మహానాడు, బహుజనసేన నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

విశాలాంధ్ర-నందలూరు: రాష్ట్ర ప్రభుత్వం 2024 - 25 విద్యా సంవత్సరం లో భాగంగా మార్చి నెలలో నిర్వహించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు అందులో భాగంగా ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ లో గల సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థినీలు హుమేరా తుబసుమ్, మొహమ్మద్ సుమీయాబేగ్ లు ఎంపిక అయినట్లు పాఠశాల కరస్పాండెంట్ భూమన శివశంకర్ రెడ్డి తెలిపారు. ప్రతిభ అవార్డుకు ఎంపికైన విద్యార్థినిలను ప్రధాన ఉపాధ్యాయురాలు కమల మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.